



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, నవంబర్ 12, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-





## ఇక్కడే రెండు కమిటీలు ఎందుకు?!

**రెండు వర్గాలను ప్రోత్సహిస్తున్నది ఎవరు?.. ఈ కమిటీలు పార్టీ పటిష్టతకా?**

**పార్టీలో గ్రూపులను ప్రోత్సహించడానికా?!**

**మండలంలోని ప్రధాన గ్రామాల్లో పట్టు కోల్పోతున్న అధికార పార్టీ**

**ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు ఉంటాయా? లేదా??**

నారాయణపురం గ్రామంలో అధికార పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా రెండు కమిటీలు కొనసాగుతున్నాయి. బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ నినాదాన్ని అందిపుచ్చుకున్న సంస్థాన్ నారాయణపురం టిఆర్ఎస్ నాయకులు, ఏకంగా గ్రామ శాఖకు రెండు కమిటీలను ఏర్పాటు చేసినట్లుగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ శాఖకు ఏళ్ల తరబడి రెండు కమిటీలు కొనసాగుతున్నప్పటికీ, పార్టీ అధిష్టానం పట్టించుకున్న దాఖలాలు లేవు. పార్టీలో గ్రూపులను ప్రోత్సహించేందుకు రెండు కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ, పార్టీ నాయకత్వం పట్టించుకోకపోవడం వల్లే, ఉప ఎన్నికల్లో పార్టీ ప్రదర్శన అధ్వానంగా ఉందని అంటున్నారు . టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఇద్దరూ అధ్యక్షులు ఏంటి అని ఎన్నిసార్లు మొత్తుకున్న మండల, నియోజకవర్గ నాయకులు పట్టించుకోవడం లేదని వాపోతున్నాడు. గత కొన్నేళ్లుగా సంస్థాన్ నారాయణపురం పట్టణంలో రెండు కమిటీలు ఉండడం వల్లే, ఇప్పుడు పార్టీ పరిస్థితి అధ్వానంగా తయారయిందని పార్టీ సీనియర్ నాయకులు, రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికైనా నారాయణపురం పట్టణ కేంద్రంలో పార్టీ పరిస్థితిని చక్కదిద్దేందుకు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చెప్పు చర్యలు తీసుకోవాలని, లేకపోతే పార్టీ పరిస్థితి మరింత

- మిగతా 2వ పేజీలో

## వారిని వదిలేయండి

**రాజీవ్ హత్యకేసులో దోషుల విడుదలకు సుప్రీం ఆదేశం**

**నళిని సహా ఆరుగురికి జైలు నుంచి విముక్తి.. సుప్రీం ఆదేశంతో మేలోనే పేరరివాలన్ విడుదల**

**అదే తీర్పు మిగిలిన ఆరుగురికీ వర్తిస్తుందన్న ధర్మాసనం.. కేబినెట్ నిర్ణయానికి గవర్నర్ కట్టుబడాలి: నళిని లాయర్**

**సుప్రీంకోర్టు తీర్పు ఇదే స్పష్టం చేసిందని వ్యాఖ్య.. తీర్పును స్వాగతించిన తమిళనాడు రాజకీయ పార్టీలు**

### విడుదల ఆమోదయోగ్యం కాదన్న కాంగ్రెస్

మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న నళిని శ్రీహరన్, ఆర్‌పీ రవిచంద్రన్ సహా ఆరుగురు దోషులను ముందస్తుగా విడుదల చేసేందుకు సుప్రీంకోర్టు ఆదేశించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఇదే కేసులో మరో దోషి ఏజీ పేరరివాలన్ ముందస్తు విడుదలకు ఈ ఏడాది మేలోనే సుప్రీంకోర్టు ఆదేశించింది.



ఆ సందర్భంగా ఇచ్చిన తీర్పే మిగిలిన ఆరుగురు నిందితులకూ వర్తిస్తుందని తాజాగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 'మా ముందున్న దరఖాస్తుదారుల మరణశిక్షను గతంలోనే జీవిత ఖైదుగా మార్చారు. వీరంతా శిక్ష పూర్తి చేసుకున్నట్టు భావించాలి. వీరిపై ఇతర కేసులలో అనుభవించాల్సిన శిక్షలు ఏమీ లేకుంటే విడుదల చేయాలని ఆదేశిస్తున్నాం' అని ధర్మాసనం స్పష్టం చేసింది. దోషులు 33 ఏళ్లకుపైగా జైలు శిక్ష అనుభవించారని, జైల్లో సత్ప్రవర్తనతో మెలిగారనే కారణాలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. 'నళిని 3 దశాబ్దాలకుపైగా జైల్లో ఉన్నారు. ఆమె ప్రవర్తన సంతృప్తికరంగా ఉంది. ఆమె కంప్యూటర్ అప్లికేషన్స్‌లో పీజీ డిప్లొమా చేశారు. రవిచంద్రన్ ప్రవర్తన కూడా సంతృప్తికరంగానే ఉంది. జైల్లోనే పీజీ డిప్లొమా సహా అనేక కోర్సులు పూర్తి చేశాడు. మానవతా సాయానికి నిధులు కూడాసమీకరించాడు' అని కోర్టు పేర్కొంది. అందుకే వారి అభ్యర్థనలను పరిశీలనకు స్వీకరించామని, వారి విడుదలకు ఆదేశాలు జారీ చేస్తున్నామని సుప్రీంకోర్టు తెలిపింది. 1991 మే 21న తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధీని థాను అనే మహిళా ఆత్మాహుతి బాంబర్ హత్య చేసింది. ఈ కేసులో నళిని, రవిచంద్రన్, శాంతన్, మురుగన్, పేరరివాలన్, రాబర్ట్ పయాస్, జయకుమార్ అనే ఏడుగురు దోషులు జీవితఖైదు అనుభవిస్తున్నారు. తొలుత వీరికి టాడా(ఉగ్రవాద వ్యతిరేక) కోర్టు 1998లో మరణశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. పేరరివాలన్, మురుగన్, శాంతన్, నళిని మరణశిక్షను 1999లో సుప్రీంకోర్టు సమర్థించింది. నళినికి ఒక కుమార్తె ఉందనే కారణాన్ని పరిగణనలోకి తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం 2001లో ఆమె మరణశిక్షను జీవితఖైదుగా మార్చింది. 2014లో మిగిలిన ఆరుగురి మరణశిక్షలనూ జీవితఖైదుగా సుప్రీంకోరు తగ్గించింది. కాగా, 30 ఏళ్లకుపైగా జైలు శిక్ష అనుభవించిన పేరరివాలన్‌ను ముందస్తుగా విడుదల చేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ప్రత్యేక అధికారాలను ఉపయోగించి సుప్రీంకోర్టు ఈ ఏడాది మే 18న ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు విడుదల

- మిగతా 2వ పేజీలో



## మైనార్టీల మద్దతెవరికో

**గుజరాత్‌లో మారిన ఎన్నికల చిత్రం.. గతంలో మైనార్టీల ఓట్లన్నీ కాంగ్రెస్‌కే**

**ఈసారి ఆప్, ఎంఐఎం నుంచి గట్టి పోటీ**

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పుడు మైనార్టీ ఓట్లపై అందరి దృష్టి పడింది. ఈసారి ఎన్నికల బరిలో నాలుగైదు పార్టీలు మైనార్టీ ఓట్లపై దృష్టి పెట్టాయి. 2017 వరకూ రాష్ట్రంలోని మైనార్టీలంతా కాంగ్రెస్‌కే గంపగుత్తగా ఓట్లేసేవారు. అధికార బీజేపీ హిందూత్వ ఎజెండాతో ఎన్నికలకు వెళ్తుండటంతో మైనార్టీలు ఆ పార్టీకి ఎన్నడూ దగ్గర కాలేదు. ఈసారి మాత్రం ఆ పరిస్థితి లేదని పరిశీలకులు అంటున్నారు. కాంగ్రెస్‌తోపాటు ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్), ఎంఐఎం కూడా మైనార్టీలకు గాలం వేసేందుకు దూకుడు ప్రదర్శిస్తున్నాయి. గుజరాత్ జనాభా 6.5 కోట్లు. ఇందులో 11 శాతం మైనార్టీలు ఉన్నారు. వీరు 25 అసెంబ్లీ సీట్లలో గెలుపు ఓటములను ప్రభావితం చేయగల

- మిగతా 2వ పేజీలో



## నేడే మోదీ రాక

**ఆర్ఎఫ్‌సీఎల్‌ను జాతికి అంకితం చేయనున్న ప్రధాని**

**రూ.6338 కోట్ల వ్యయంతో పరిశ్రమ పునరుద్ధరణ**

**ఎల్కతుర్తి-సిద్దిపేట-మెదక్ జాతీయ రహదారి,**

**భద్రాచలం రోడ్డు-సత్తుపల్లి రైలు మార్గం ప్రారంభం**

**హాజరు కానున్న మంత్రి తలసాని శ్రీనివాస్**

హైదరాబాద్ : ప్రధాని నరేంద్రమోదీ శనివారం రాష్ట్ర పర్యటనకు రానున్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీతోపాటు రూ.9500 కోట్ల విలువైన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ఈ సందర్భంగా జాతికి అంకితం చేయనున్నారు. మొత్తంగా ఆరు గంటలపాటు రాష్ట్రంలో ప్రధాని పర్యటన కొనసాగనుంది. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన మోదీ.. శనివారం విజయవాడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయం ఆవరణలో బీజేపీ నగరశాఖ తరఫున స్వాగత సభ ఏర్పాటు చేశారు. ఈ వేదిక నుంచి పార్టీ కార్యకర్తలనుద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2.15 గంటలకు బేగంపేట నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 3.20 గంటలకు రామగుండం చేరుకుంటారు. అక్కడి నుంచి 3:30 గంటలకు రోడ్డు మార్గంలో రామగుండం ఫర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫసీఎల్)కు చేరుకుని, రూ.6338 కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన ప్లాంట్‌ను

- మిగతా 2వ పేజీలో

## 'హిమాచల్'.. ఎవరివైపో?

**నేడు రాష్ట్రంలోని 68 శాసనసభ స్థానాలకు పోలింగ్**


**అభివృద్ధి ముద్రతో బీజేపీ.. మార్పు కోరుతూ కాంగ్రెస్**

**తూర్పున హస్తానికి.. పశ్చిమంలో కమలానికి పట్టు**

**రెండు చోట్లా 34 చొప్పున సీట్లు.. మహిళలు కీలకం**

**బరిలో ఆప్.. బెంబేలెత్తిస్తున్న.. స్వతంత్రులు, తిరుగుబాటుదార్లు**

-2లో






## మాట తప్పితే తీవ్ర పరిణామాలు

-2లో

**కోర్టుకు హామీ ఇవ్వడమంటే .. పిల్లల ఆట కాదు: హైకోర్టు ధర్మాసనం**

**అభ్యంతరాల పరిశీలనకే 4 వారాలు పడుతుంది**

**తుది నోటిఫికేషన్ ఇచ్చేవరకు రాజధానిలో ఇళ్ల పట్టాల పంపిణీ ప్రశ్నే ఉత్పన్నం కాదు**

**హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం, సీఆర్డీయే నివేదన**

**ప్రభుత్వం తొందరపాటుకు దిగితే కోర్టుకు రండి.. రైతులతో బెంచ్**

**విచారణ ఈ నెల 23కి వాయిదా**

## ఇక్కడే రెండు కమిటీలు ఎందుకు?!

అద్వానంగా తయారయ్యే ప్రమాదం ఉందని పార్టీ క్యాడర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రతిష్టాత్మక ఎన్నికల్లోను పైసల కోసమే ఆరాటమా?**

వార్త మిర్రర్, ప్రతినిధి : మునుగోడు ఉప ఎన్నిక పార్టీ నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని, విజయమే లక్ష్యంగా పనిచేసింది. కానీ సంస్థాన్ నారాయణపురం టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం ప్యాకేజీల కోసం పనిచేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క నాయకుడికి ఒక్కొక్క ప్యాకేజీ ఇచ్చిన తరువాత ప్రచారంలో పాల్గొన్నారు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే బాహాటంగా చెబుతున్నారు. ఒక దశలో ప్యాకేజీ కోసం ప్రచారాన్ని పక్కన పెట్టి, ఇద్దరు నాయకులు కుస్తీ పట్టేందుకు సైతం సిద్ధపడినట్లు తెలుస్తోంది. ఇక ఎన్నికల్లో నాయకుల జేబులు నిండగా, పార్టీ కార్యకర్తలకు ఒరిగిందేమీ లేదని పలువురు వాపోతున్నారు.

## నేడే మోదీ రాక

ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు. అరగంటపాటు ఫ్యాక్టరీని సందర్శిస్తారు.



అనంతరం సాయంత్రం 4:15 గంటలకు ఎన్టీపీసీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారు. రూ.2,200 కోట్లతో చేపట్టనున్న మెదక్-సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ రహదారి, బోధన్-బాసర-భైంసా రహదారి, సిరొంచా-మహదేవ్‌పూర్ రహదారులకు వీడియో లింక్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు భద్రాచలం రోడ్డు నుంచి సత్తుపల్లి వరకు రూ.1000 కోట్లతో నిర్మించిన నిర్మించిన రైల్వేలైన్‌ను ప్రారంభించి, బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 5:30 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. 6.30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకొని.. అక్కడి నుంచి 6.40గంటలకు ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీ వెళతారు.

## తమిళిసైది భాషా దురహంకారం

**తెలుగు మూలాలు ఉండటమే తప్పా?.. తెలుగు మాట్లాడటమే నేరమా?**

**స్టాలిన్‌నుద్దేశించి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణవాదుల తీవ్ర ఆగ్రహం**

పరిధి దాటి రాజకీయ వ్యాఖ్యలు చేస్తూ వివాదాస్పదంగా మారిన గవర్నర్ తమిళిసై తాజాగా తన భాషా దురహంకారాన్ని కూడా చాటుకున్నారు. తెలుగు మాట్లాడటం తప్పు, తెలుగు మూలాలు ఉండటం నేరం అన్నట్టుగా ఆమె ఇటీవల చెన్నైలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో కాక పుట్టిస్తున్నాయి. ఆమె ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఉద్దేశించి 'తెలుగు మూలాలు ఉండి, ఇంట్లో ఆ భాష (తెలుగు) మాట్లాడుతూ బయట తమిళ వేషం వేస్తారు' అని వ్యాఖ్యానించారు. 'తాను తమిళియన్‌గా తెలంగాణ అసెంబ్లీలో 'తిరుక్కురల్'ను (తమిళ సాహిత్య చరిత్రలో ఒక ఇతిహాసం) ధైర్యంగా ప్రస్తావించా..' 'తనలా నిజమైన తమిళ రక్తం ప్రవహించే వారి వైఖరిని జీర్ణించుకోలేకపోతున్నారు' అని పేర్కొన్నారు.

స్టాలిన్ కుటుంబం తెలుగు మూలాలు కలిగి ఉండటమే పెద్ద తప్పు అయినట్టూ, వారి ఇంట్లో తెలుగు మాట్లాడమే పెద్ద అపరాధం అన్న అర్థం వచ్చేలా తమిళిసై చేసిన వ్యాఖ్యలను తెలగాణవాదులు, తెలుగువారు తప్పుబడుతున్నారు. గవర్నర్ పదవిలో ఉండి ఇలా మాట్లాడటం ఏమిటని ముక్కున వేలేసుకుంటున్నారు. తమ పూర్వీకులు తెలుగువారనీ, ఆంధ్ర ప్రాంతం నుంచి తమిళనాడులోని తంజావూర్‌కు వలస వచ్చారని, తమ ఇంట్లో తెలుగు మాట్లాడతారని గతంలో స్టాలిన్ తండ్రి, మాజీ సీంఎ కరుణానిధి ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే స్టాలిన్‌పై ఆమె వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ప్రభుత్వం పంపిన 21 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి పెండింగ్‌లో పెట్టిన నేపథ్యంలో డీఎంకే, దాని మిత్రపక్షాలు ఆగ్రహంగా ఉన్నాయి. రవిని రీకాల్ చేయాలని డీఎంకే, దాని మిత్రపక్షాలు రాష్ట్రపతికి రాసిన లేఖలో డిమాండ్ చేశాయి.

ఈ అంశంతో తనకు సంబంధం లేకపోయినా తెలంగాణ గవర్నర్ తమిళిసై స్పందిస్తూ, ప్రజాస్వామ్యంలో గవర్నర్‌కు ఉన్న అధికారాలను ప్రశ్నిస్తారా? అని వ్యాఖ్యానించారు. దీనిపై డీఎంకే అధికారక పత్రిక 'మురసోలి'.. తమిళిసై వ్యాఖ్యలను తప్పుబట్టింది. దీంతో తాను గవర్నర్‌గా కాకుండా తమిళనాడు పౌరురాలిగా స్పందించానని, గవర్నర్‌గా ఉన్నంత మాత్రాన మాట్లాడే భావ స్వేచ్ఛ ఉండదా? అని ఆమె ఎదురుదాడికి దిగారు. దీనిపై మురసోలి పత్రిక మరింత ఘాటుగా స్పందిస్తూ.. 'తెలంగాణ ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే పొగడలేక, తమిళనాడు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. తన పరిధి దాటి ఒక రాజకీయ నాయకురాలిగా మాట్లాడుతున్నార'ని మండిపడింది. 'అక్కడే కాదు, మీ (తమిళిసై) పప్పులు ఇక్కడా ఉడకవు' అని మురసోలి గట్టి కౌంటర్ ఇవ్వడంతో స్టాలిన్‌పై తమిళిసై తన అక్కసు వెళ్లగక్కారు.

**తెలుగు, తమిళ ప్రజల మధ్య చిచ్చు పెట్టే కుట్ర గవర్నర్ తమిళిసై గారూ!**

తమరు, తెలంగాణ నేలపై జీవిస్తూ, తెలంగాణ ప్రజల నుంచి జీతం పొందుతూ, ఇకడి తిండి తింటూ, ఇకడి నీరు తాగుతూ, ఇకడి గాలి పీల్చుతూ తమిళ భాష మాట్లాడొచ్చట. కానీ, స్టాలిన్ మాత్రం తెలుగు మాట్లాడకూడదట. మీకొక నీతి, స్టాలిన్‌కు మరొక నీతా? మీ గురివింద నీతిని తెలంగాణ ప్రజలు సహించరు. తెలుగు, తమిళ ప్రజల మధ్య చిచ్చు పెట్టే కుట్రలకు తెరలేపిన మీరు గవర్నర్‌గా కొనసాగే అర్హతను కోల్పోయారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎవరికీ అభ్యంతరం లేదు. రాజీనామా చేసి ప్రజా రాజకీయాల్లో నిరభ్యంతరంగా పాల్గొనవచ్చు. కానీ, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రాజకీయాల్లో తలదూర్చడం సరికాదు. దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణపై కండ్లలో నిప్పులు పోసుకునే పద్ధతిని మానుకుంటే మంచిది.

**తెలుగుపై విద్వేషమా?**

రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రథమ పౌరురాలిగా తమిళిసైపై ఉన్నది. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తుల మాటలు విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉండ కూడదు. వ్యక్తి స్వేచ్ఛకు, రాజ్యాంగ బాధ్యతలకు మధ్య ఉండే సున్నితరేఖను అతిక్ర మించకుండా ఉండటం ఏ స్థాయి వారికైనా అవసరం. గవర్నర్‌లాంటి పదవుల్లో ఉన్న వారిపై ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. ఉద్వేగాలతో పనిచేయ కూడ దు. తెలుగు మూలాలు ఉన్నాయని అవమానించడం మానుకోవాలి. తెలుగు మాట్లా డటమే తప్పు అన్న భావన వచ్చేలా గవర్నర్ తమిళిసై వ్యాఖ్యానించడం తప్పు, తగదు కూడా.

## జడ్జిల నియామకాలపై తాత్సారమా?

(మొదటి పేజీ తరువాయి)

ఉందని ప్రస్తావించింది. దీనివల్ల ఓ న్యాయకోవిదుడిని ధర్మాసనంలో కూర్చోబెట్టే అవకాశాన్ని వ్యవస్థ కోల్పోతోందని వ్యాఖ్యానించింది.

**3-4 వారాల్లో నియమించాలి**

కొలీజియం ఏకగ్రీవంగా తన సిఫారసులను మళ్లీ కేంద్రానికి పంపితే.. 3-4 వారాల్లోగా న్యాయమూర్తులను నియమించాలని సుప్రీంకోర్టు గతేడాది జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. 'అర్హతపై గానీ, ప్రజాప్రయోజనాల రీత్యా గానీ ఎవరి పేర్లపైనైనా అభ్యంతరాలుంటే కేంద్రం నిర్దిష్ట కారణాలను రికార్డు చేసి కొలీజియంకు తిప్పిపంపాలి. అప్పటికీ కొలీజియం వారి పేర్లనే మళ్లీ సిఫారసు చేస్తే.. వెంటనే నియామక ప్రక్రియను ప్రారంభించి.. 3-4 వారాల్లో నియమించాల్సిందే. 2017 మార్చి 10న సుప్రీంకోర్టు కొలీజియం మెమోరాండంఆఫ్ ప్రొసీజర్ (ఎంవోపీ)లో ఖరారుచేసిన సమయపట్టికతో పాటు ఈ టైమ్‌లైన్‌ను కూడా కేంద్రం పాటించాలి.

# మాట తప్పితే తీవ్ర పరిణామాలు

అమరావతి, నవంబరు 11: రాజధాని అమరావతి ప్రాంతంలో నాలుగు వారాల పాటు ఇళ్ల పట్టాల పంపిణీ ఉండదని కోర్టు ముందు ప్రభుత్వం, సీఆర్డీయే చెప్పిన తరువాత ఆ హామీ నుంచి వైదొలగలేరని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టుకు ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చూస్తారని పేర్కొంది. కోర్టుకు హామీ ఇవ్వడమంటే స్కూలు పిల్లల ఆట కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. రాజధాని ప్రాంతంలో రాజధానియేతరులకు ఇళ్లపట్టాలిచ్చేందుకు సీఆర్డీఏ చట్టానికి సవరణ చేయడం చట్ట విరుద్ధమని.. దానిని రద్దు చేయాలని కోరుతూ రాజధాని రైతు పరిరక్షణ సమితి కార్యదర్శి ధనేకుల రామారావు మరో ఆరుగురు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఇదే అంశంపై అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య ఉపాధ్యక్షుడు కల్లం పానకాలరెడ్డి, రైతు నందకిశోర్ వేర్వేరుగా వ్యాజ్యాలు వేశారు. ఈ వ్యాజ్యాలు శుక్రవారం మరోసారి విచారణకు వచ్చాయి.

**తుది నోటిఫికేషన్ ఇచ్చాకే ఇళ్ల పట్టాలు**

ప్రభుత్వం తరఫున ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సీఆర్డీయే స్టాండింగ్ కౌన్సిల్ కాసా జగన్మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. రాజధాని అమరావతి ప్రాంతంలో స్థానికేతరులకు ఇళ్ల పట్టాలు ఇచ్చే నిమిత్తం మాస్టర్ ప్లాన్‌ను సవరించి ఆర్-5 జోన్ ఏర్పాటు విషయంలో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నామని, వాటిని పరిశీలించేందుకు కనీసం నాలుగు వారాల సమయం పడుతుందని నివేదించారు. ఆ తరువాత గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు నెలల సమయం పడుతుందన్నారు. తుది నోటిఫికేషన్ ఇచ్చేవరకు ఇళ్లపట్టాల పంపిణీ ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. భూసమీకరణ కింద ఇచ్చిన భూములపై సర్వహక్కులు ప్రభుత్వానికే ఉంటాయన్నారు. సీఆర్డీయే చట్టం ప్రకారం భూసమీకరణ కింద తీసుకున్న భూమిలో కనీసం 5శాతాన్ని ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించే అధికారం సీఆర్డీయేకి ఉందన్నారు.

మొత్తం 1,686 ఎకరాల్లో ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు అవకాశం ఉంటే, ప్రస్తుతం తాము 900 ఎకరాలను మాత్రమే అందుకు వినియోగిస్తున్నామన్నారు. ఇళ్లు నిర్మించి



ఇవ్వాలా? లేక ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలా? అనేది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమన్నారు. సీఆర్డీయే సవరణ చట్టం(యాక్ట్ 13/2022) ఆధారంగా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోకుండా నిలువరించాలని కోరుతూ పిటిషనర్లు వేసిన అనుబంధ పిటిషన్లపై కౌంటర్లు వేసేందుకు అనుమతించాలని, వాటిని పరిశీలించిన తరువాత నిర్ణయాన్ని వెల్లడించాలని కోర్టును అభ్యర్థించారు. ధర్మాసనం కలగజేసుకుంటూ అనుబంధ పిటిషన్లపై కౌంటర్లు వేసేవరకు ఇప్పటివరకు జరిగిన ప్రక్రియను (అభ్యంతరాల స్వీకరణ) అక్కడితో ఆపేయాలని ప్రతిపాదించింది. అయితే దానిపై ఏఏజీ అభ్యంతరం తెలిపారు. ఇప్పటికిప్పుడు ఇళ్ల పట్టాలు ఇచ్చే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు.

**ప్రక్రియపై స్టేటస్ కో విధించాలి: పిటిషనర్లు**

పిటిషనర్ల తరఫున న్యాయవాదులు జ్యోతిరత్న అనుమోలు, కారుమంచి ఇంద్రనీల్‌బాబు స్పందిస్తూ... రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు తిరిగి ఇచ్చేవరకూ ప్రభుత్వం, సీఆర్డీయేకు 5శాతం భూములపై హక్కులు సంక్రమించవన్నారు. మాస్టర్ ప్లాన్ సవరించడానికి వీల్లేదని త్రిసభ్య ధర్మాసనం తీర్పులో స్పష్టం చేసిందన్నారు. ప్రభుత్వం కౌంటర్ వేసేవరకు ప్రక్రియపై స్టేట స్‌కో విధించాలని కోరారు. మాస్టర్ ప్లాన్ సవరణ, ఇళ్ల పట్టాలు ఇవ్వడకుండా నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించారు. 4వారాల పాటు మాస్టర్ ప్లాన్‌లో మార్పు, ఇళ్ల పట్టాల పంపిణీ ఉండబోదని ఏఏజీ కోర్టుకు ఇచ్చిన హామీని కోర్టు డాకెట్ ఆర్డర్‌లో ప్రస్తావించాలని కోరారు. ధర్మాసనం స్పందిస్తూ... ఏఏజీ, సీఆర్డీయే స్టాండింగ్ కౌన్సిల్ కోర్టుకు ఇచ్చిన హామీని పరిగణనలోకి తీసుకొని అనుబంధ పిటిషన్లలో కౌంటర్ వేసేందుకు అనుమతిస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 21లోగా కౌంటర్లు వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణను 23కి వాయిదా వేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈలోపు ప్రభుత్వం తొందరపాటు చర్యలు తీసుకొంటే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్లకు స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ టి.మల్లికార్జునరావుతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఆదేశాలిచ్చింది.

**ఆ 17 గ్రామాల్లోగ్రామసభలు నిర్వహించండి**

**రెండు రోజుల్లో ప్రక్రియను పూర్తి చేయాలి: హైకోర్టు**

రాజధాని ప్రాంతంలో స్థానికేతరులకు ఇళ్ల స్థలాలు కేటాయించే నిమిత్తం మాస్టర్ ప్లాన్‌లో సవరణలు చేసే విషయంలో అభ్యంతరాలు తెలపాలని పంచాయితీ ప్రత్యేక అధికారులు నోటీసులు జారీ చేయడాన్ని సవాల్ చూస్తూ రాజధాని పరిధిలోని 17 గ్రామాల రైతులు శుక్రవారం అత్యవసరంగా హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ డి. రమేశ్... ఈ నెల 12, 13 తేదీల్లో 17 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించాలని సీఆర్డీయే కమిషనర్‌ను, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. మాస్టర్ ప్లాన్‌లో సవరణలు చేసే విషయంలో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు గ్రామపంచాయితీల ప్రత్యేక అధికారులు నోటీసులు జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ 17 గ్రామాలకు చెందిన రైతులు వేర్వేరుగా వ్యాజ్యాలు వేశారు. మాస్టర్ ప్లాన్ సవరించేందుకు గ్రామసభలు జరిపి... చేసిన తీర్మానాలను సీఆర్డీయే కమిషనర్‌కు పంపేలా ప్రత్యేక అధికారులను ఆదేశించాలని అభ్యర్థించారు. పిటిషనర్ల తరఫున న్యాయవాది పృథ్వీ వాదనలు వినిపించారు.

## మైనార్టీల మద్దతెవరికో

(మొదటి పేజీ తరువాయి)

స్థితిలో ఉన్నారు. అయినా, ఎన్నడూ ఒకరిద్దరికంటే ఎక్కువ మంది మైనార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఎన్నిక కాలేదు. 2012లో ఇద్దరు, 2017లో ముగ్గురు మాత్రమే గెలిచారు. వారంతా కాంగ్రెస్ అభ్యర్థులే. నిన్నమొన్నటి వరకూ రాష్ట్రంలో మైనార్టీలకు కాంగ్రెస్ తప్ప మరో పార్టీ కనిపించలేదు. కానీ, ఇప్పుడు బలమైన ప్రత్యామ్నాయాలు వారి ముందు కనిపిస్తున్నాయి. గుజరాత్‌లో మైనార్టీలు.. ముఖ్యంగా ముస్లింలు అధికార బీజేపీకి ఓటు వేయరు. గతంలో అనేకసార్లు ఇది నిరూపితమైంది. వారంతా కాంగ్రెస్ వెంటే ఉండేవారు. ఓట్లు చీలేవికాదు. కానీ, ఈసారి ఆ పరిస్థితి కనిపించటంలేదు. కాంగ్రెస్‌తోపాటు ఆప్, ఎంఐఎం కూడా ముస్లిం ఓట్లకోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నాయని పరిశీలకులు అంటున్నారు. వీటితోపాటు మరికొన్ని చిన్నపార్టీలు కూడా బరిలో ఉన్నాయి. దీంతో మైనార్టీల ఓట్లు చీలిపోయే ప్రమాదం కనిపిస్తున్నది. ఇది అంతిమంగా అధికార బీజేపీకే లాభం చేకూరుస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**పాటీదార్లకు ఆప్ గాలం**

గుజరాత్‌లో అత్యంత శక్తిమంతమైన సామాజిక వర్గం పాటిదార్ల (పటేండ్లు)ను తమవైపు తిప్పుకొనేందుకు ఆప్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. సంఖ్యాపరంగా తక్కువే అయినప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో వీరు చెప్పిందే వేదం. గుజరాత్ ప్రస్తుత సీఎం కూడా పాటిదారే. ఈ కమ్యూనిటీని తమవైపు తిప్పుకొనేందుకు పాటిదార్ ఉద్యమ నాయకుడు కతిరియాను ఆప్ వరచ్ఛ రోడ్ స్థానంలో అభ్యర్థిగా నిలబెట్టింది. పాటిదార్ అనామత్ ఆందోళన్ సమితి (పాస్) ఉద్యమంలో నుంచి పుట్టుకొచ్చిన శక్తిమంతమైన యువ నాయకుల్లో హార్దిక్‌పటేల్ తర్వాత కతిరియానే ఉన్నారు. హార్దిక్ పటేల్ బీజేపీలో చేరగా, కతిరియానే పాస్‌కు నాయకత్వం వహిస్తున్నారు. పాటిదార్లు బబ్బర్‌షేర్ అని ముద్దుగా పిలుచుకొనే కతిరియా ఆప్ తరఫున భారీ ప్రచారం చేస్తున్నాడు. పాటిదార్లను బీజేపీ మోసం చేసిందని, ఆ పార్టీకి ఈసారి తగిన బుద్ధి చెప్తామని పేర్కొన్నాడు.

## 'హిమాచల్'.. ఎవరివైపో?

సిమ్లా, న్యూఢిల్లీ, నవంబరు 11: హిమాలయ రాష్ట్రం.. పర్యాటకుల స్వర్గధామం.. యాపిల్ పంటకు పేరుగాంచిన.. ఒకసారి ఒక పార్టీని.. మరోసారి ఇంకో పార్టీని ఆదరించే హిమాచల్ ప్రదేశ్‌లో శనివారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మొత్తం 68 సీట్లకు ఒకే దఫాలో పోలింగ్ నిర్వహించనున్నారు. 55.93 లక్షల మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకోనున్నారు. డబుల్ ఇంజిన్ అభివృద్ధి అంటూ అధికార బీజేపీ, మార్పు కోరుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రచారాన్ని హోరెత్తించాయి. మధ్యలో నేనున్నానని ఒక్క చాన్స్ ఇవ్వాలంటూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) బరిలో నిలిచింది. ఈ రెండు పార్టీలు అన్ని సీట్లలో పోటీ చేస్తున్నాయి. ఆప్ 67, బీఎస్పీ 53 స్థానాల్లో అభ్యర్థులను నిలిపాయి. మొత్తం 412 మంది అభ్యర్థులు పోటీపడుతుండగా.. వీరిలో 99 మంది స్వతంత్రులున్నారు. అందులోనూ ఏకంగా 27 మం ది రెబెల్స్ పోటీ చేస్తుండడంతో జాతకాలు తారుమారు అవుతాయని ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో దడ పుడుతోంది. స్వతంత్రులు, రెబెల్స్ కింగ్ మేకర్లుగా మారే అవకాశం ఉందని భావిన్నారు. కాగా, 2017 ఎన్నికల్లో హిమాచల్‌లో 75.57% పోలింగ్ నమోదైంది. బీజేపీ 44, కాంగ్రెస్ 21, సీపీఎం ఒక సీటు గెలుచుకున్నాయి.

**మహిళల ఓటింగే కీలకం**

మొత్తం అభ్యర్థుల్లో 24 మంది మహిళలు. అభ్యర్థుల సంఖ్యాపరంగా తక్కువగా ఉన్నప్పటికీ ఓటు హక్కు వినియోగంలో మహిళలే ముందుంటున్నారు. 1998 ఎన్నికల నుంచి గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. 2017 ఎన్నికల్లో 19.1 లక్షల మంది మహిళలు ఓటేశారు. పురుషులు 18.8 లక్షల మంది మాత్రమే హక్కును వినియోగించుకున్నారు. అతివల ఓటింగ్ 6.2 శాతం అధికం. దీన్ని దృష్టిలో పెట్టుకునే బీజేపీ, కాంగ్రెసలు తమ మేనిఫెస్టోల్లో మహిళలను ఆకట్టుకునే హామీలిచ్చాయి. బీజేపీ నేరుగా మహిళా మేనిఫెస్టోనే ప్రకటించింది.

**ముంచినా.. తేల్చినా పశ్చిమమే**

భౌగోళికంగా చూస్తే.. హిమాచల్ తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో 34 చొప్పున సీట్లున్నాయి. రెండుచోట్లా బీజేపీ, కాంగ్రెస్ బలంగా ఉన్నాయి. బిలాసపూర్, చంబా, హమీర్‌పూర్, కాంగ్రా, ఉనా జిల్లాలతో కూడిన పశ్చిమం బీజేపీ కంచుకోట. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇక్కడివారే. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి ఎన్నికలోనూ ఆ పార్టీ 40 శాతం పైగా ఓట్లు సాధిస్తోంది. గత ఎన్నికల్లో 49 శాతం ఓట్లు కొల్లగొట్టింది. కాగా, ఎస్సీ, ఎస్టీల ఆదరణతో తూర్పు ప్రాంతం కాంగ్రెసకు అనుకూలంగా ఉంది. 2007లో తప్ప మిగతా ఎన్నికల్లో ఇక్కడ బీజేపీ కంటే హస్తానికే ఎక్కువ ఓట్లు పడ్డాయి.

**ప్రభుత్వ వ్యతిరేకత.. గ్రూపుల బెంగ**

ఐదేళ్ల అభివృద్ధిని చూపుతూ ఓట్లడుగుతున్న బీజేపీ.. అధికార పార్టీపై ఉండే వ్యతిరేకతకు తోడు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, పాత పింఛను విధానం పునరుద్ధరణ, రైతాంగ సమస్యలను ఎదుర్కొంటోంది. యాపిల్ పండ్ల ప్యాకింగ్ అట్టపెట్టలపై 18 శాతం జీఎస్టీ బీజేపీ పట్ల రైతుల్లో ఆగ్రహం పెంచుతోంది. సమర్థ, సమష్టి నాయకత్వం లేని కాంగ్రెస్ గ్రూపుల గోలతో సతమతమవుతోంది. ఓపీఎస్ అమలు, 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉద్యోగాల భర్తీని ఆ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసింది.

**ఉచితాలపై హామీలేహామీలు**

ఉచిత పథకాల సంస్కృతి మంచిది కాదని ప్రధాని మోదీ పలుసార్లు పేర్కొన్నప్పటికీ.. హిమాచల్‌లో బీజేపీ దీనికి భిన్నంగా హామీలు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీని చూసి అంతకుమించి అన్నట్లు ఉచిత వాగ్దానాలు చేసింది. మహిళా సాధికారత పేరుతో విద్యార్థినులు, ముఖ్యమంత్రి అన్నదాత సమ్మాన్ నిధి కింద రైతులు, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనలో మహిళలను ఆకట్టుకునే వాగ్దానాలు చేసింది. కాంగ్రెస్ పార్టీ కూడా మహిళలకు నెలకు రూ.1500 చొప్పున నగదు, ఉచిత విద్యుత్తు హామీ లిచ్చింది. కాగా, కొండలు, పర్వతాలతో కూడిన హిమాచల్‌లోనూ ఎన్నికలు ఖరీదైనవిగా మారుతున్నాయి. 2017లో పట్టుబడిన డబ్బు, మద్యం విలువ రూ.9.03 కోట్లు మాత్రమే. ఈ ఎన్నికల్లో ఈ మొత్తం ఐదు రెట్లు పెరిగి రూ.50 కోట్లు దాటడం గమనార్హం.

### మెజారిటీ అభ్యర్థులు కోటీశ్వరులే

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో చాలా మంది కోటీశ్వరులే. కాంగ్రెస్‌కు చెందిన 90 శాతం అంటే 61 మంది, బీజేపీకి చెందిన వారు 82 శాతం అంటే 56 మంది అభ్యర్థులు కోటీశ్వరులేనని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ వెల్లడించింది. 67 స్థానాల్లో పోటీచేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థుల్లో 35 మంది కోటీశ్వరులు ఉండటం గమనార్హం. 13 మంది బీఎస్పీ అభ్యర్థులు, నలుగురు సీపీఎం అభ్యర్థులు ధనవంతుల జాబితాలోని వారే. మొత్తం బరిలోకి దిగుతున్న 412 మందిలో 226 మంది ఐశ్వర్యవంతులే కావడం గమనార్హం. సిమ్లాలోని చోపల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి బల్వీర్ సింగ్ వర్మ రూ.128 కోట్ల ఆస్తులతో ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. 66 మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.

## వారిని వదిలేయండి

(మొదటి పేజీ తరువాయి)

కోసం నళిని, రవిచంద్రన్ అభ్యర్థనలను మద్రాసు హైకోర్టు తిరస్కరించింది. హైకోర్టు తీర్పును వారిద్దరూ సుప్రీం కోర్టులో సవాలు చేశారు. అదే సమయం లో మిగిలిన నలుగురు కూడా ముందస్తు విడుదల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయి ంచారు. ఈ పిటిషన్లన్నింటినీ కలిపి విచారించిన అత్యున్నత న్యాయస్థానం మిగిలిన ఆరుగురు దోషులకూ మే 18 నాటి తీర్పే వర్తిస్తుందని తాజా తీర్పులో పేర్కొంది. వీరిని విడుదల చేయాలని 2018లోనే తమిళనాడు ప్రభుత్వం గవర్నర్‌కు సిఫారసు చేసిన విషయాన్ని తీర్పులో ప్రస్తావించింది. తీర్పు నేపథ్యంలో వీరంతా రెండు మూడు రోజుల్లో జైలు నుంచి విడుదలకానున్నారు. సుప్రీంకోర్టు తీర్పు పట్ల నళిని న్యాయవాది పి.పుగలెంధి సంతోషం వ్యక్తం చేశారు. కేబినెట్ సిఫారసును గవర్నర్ అమలు చేయాలని, దోషులను విడుదల చేయాలని తాజా తీర్పు ద్వారా సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని ఆయ న తెలిపారు. మారు రామ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులోనూ సుప్రీంకోర్టు ఇదే చెప్పిందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 161 ప్రకారం ఖైదీలకు శిక్ష తగ్గింపు, విడుదల చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని 1981 నాటి రూలింగ్‌లో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. అందువల్ల రాష్ట్ర కేబినెట్ నిర్ణయాన్ని ఆమోదించాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉందన్నారు. ఈ కేసులో ఏడుగురు దోషుల విడుదలకు 2018లోనే తమిళనాడు కేబినెట్ నిర్ణయం తీసుకున్నప్పటికీ, రాజకీయ కారణాలతో వారి విడుదలను కేంద్రప్రభుత్వం అడ్డుకుందని ఆక్షేపించారు.

తీర్పును కాంగ్రెస్ తప్ప, మిగిలిన అన్ని పార్టీలు స్వాగతించాయి. డీఎంకే అధికారంలో ఉన్నా, లేకున్నా వారి విడుదలకు పార్లమెంటులోనూ, అసెంబ్లీలోనూ గళమెత్తిందని ముఖ్యమంత్రి స్టాలిన్ చెప్పారు.



## సోమ భారత్ కుమార్ గుప్త కు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహగౌడ్

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 11 : తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కో అపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా సోమ భారత్ కుమార్ గుప్త ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెరాస పార్టీ రాష్ట్ర నాయకులు స్థానిక గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహ గౌడ్



## మాజీ ఎంపీటీసీ నరసమ్మ భర్త దశరథంను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తలకొండపల్లి వార్త మిర్రర్ నవంబర్ 11 : తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ నరసమ్మ గారి భర్త కొన్ని రోజుల కింద యాక్సిడెంట్ కావడంతో నరసమ్మ భర్తను హాస్పిటల్లో పరామర్శించి మనోధైర్యాన్ని నింపి 41000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ కడ్తాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ డిసిసి ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డోకూరు ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు రాములు వెంకటయ్య శ్రీనివాస మూర్తి తదితరులు ఉన్నారు



## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారిని దర్శించుకున్న మాజీ సీఎల్పి నేత, కుందూరు జానారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి జిల్లాకు విచ్చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఈ సందర్భంగా టీపీసీసీ మేంబర్-ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు, అనంతరం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గార్లను లక్ష్మి నరసింహ స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాలువా తో సన్మానించారు. బిర్ల అయిలయ్య



## నామావత్ పల్లి పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల, వెంకటస్వామి యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం నామావత్ పల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన ఎంపీపీ నరాల నిర్మల నిర్మల మాట్లాడుతూ. చెట్లు ప్రగతికి మెట్లు అని పచ్చదనం పరిశుభ్రతే లక్ష్యంగా గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బరు బీరు మల్లయ్య సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్ ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ ఎంపిటిసి రసాల మల్లేష్ యాదవ్ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య ఉపసర్పంచ్ రాములు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు



## జనగం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సింగిల్ విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపూర్ మండలంలోని జనగాం గ్రామంలో టి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అదే విధంగా రైతులకు తగిన సూచనలు చేస్తూన్న సింగిల్ విండో చైర్మన్ జక్పిడి జంగారెడ్డి

# దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఈ రోజు కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన ఇటికల యాదగిరి దళితబంధు పథకం క్రింద సెంట్రింగ్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో మిగతవారికి ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. తెలంగాణ దళితబంధు పథకం అనేది దళితుల సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకం అర్హులైన దళితులకు ఈ పథకంలో భాగంగా కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయబడుతుంది. తమ అభివృద్ధిని తామే నిర్వహించుకునే దిశగా చైతన్యమై ఉత్పత్తిలో భాగస్వాములైన నాడే దళితుల సాధికారతకు నిజమైన అర్థం లభిస్తుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసింది పరిశ్రమలను ఉపాధిని,వ్యాపారాన్ని ఎంచుకుని దళిత సమాజం వ్యాపార వర్గంగా అభివృద్ధి చెందడంకోసం ఈ పథకం ఉపయోగపడుతుంది.ఒకే రకమైన యూనిట్లు నెలకొల్పడం వల్ల ఇబ్బందులు వస్తాయని అది దృష్టిలో ఉంచుకుని వివిధ రకాల యూనిట్లు నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. డిమాండ్ ను బట్టి యూనిట్లు ఏర్పాటుకు ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపారు. శాఖల వారిగా యూనిట్లు ఏర్పాటుకు ఉన్న అవకాశాలను బట్టి నివేదికలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎస్సీలను వ్యాపారులుగా తయారు చేయుటలో బిజినెస్ కల్పించి ఆర్థికాభివృద్ధి సాధించడానికి అధికారులు ఆలోచన చేయాలని చెప్పారు. ఎంపిక చేసిన లబ్దిదారులకు 9 లక్షల 90 వేలు చెల్లించి మిగిలిన 10 వేలకు ప్రభుత్వ వాటాగా 10 వేలు కలిపి దళిత రక్షణ నిధి ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,వెంకటేష్ గౌడ్ ఆడాల రమేష్ దీప్ లాల్ చంద్రశేఖర్ రెడ్డి,ఉదయ్ గౌడ్,విశ్వేశ్వర రావు వరుణ్ యాసిన్, లింగస్వామి నాగేష్ జలందర్ రాజేష్ ప్రదీప్ పవన్ విక్రమ్ నాగరాజు బాలు బాలాజీ చక్రవర్తి చాటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సబర్మతి ఆశ్రమంలో చేనేతల మౌన దీక్ష

### యర్రమాద వెంకన్న నేత



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 11 : దేశంలో తొలిసారిగా 2017లో చేనేత ఉత్పత్తులపై వేసిన జీరో జిఎస్టి పన్నును తొలగించాలంటూ అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం ఆధ్వర్యంలో ఈరోజు అహ్మదాబాద్ (గుజరాత్) లోని సబర్మతి ఆశ్రమంలో మౌన దీక్ష చేశారు. ఈ మౌన దీక్షలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం అధ్యక్షుడు యర్రమాద వెంకన్న నేత నటి సామాజిక కార్యకర్త పూనమ్ కౌర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో చేనేత ముఖ్య భూమిక పోషించిందని చేనేత కళను కాపాడుకోవలసిన భాధ్యత ప్రభుత్వాల పై ఉందని అన్నారు. గాంధీ మార్గాన్ని అనుసరిస్తున్నామని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ గారికి గాంధీజీ సైద్ధాంతిక విధానాన్ని గుర్తు చేయడానికి తాము గుజరాత్ వచ్చామని తెలిపారు. గ్రామ స్వరాజ్యం, గ్రామీణ చేతి వృత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చిన గాంధీజీ నివాసమైన సబర్మతి ఆశ్రం నుండి కేంద్ర ప్రభుత్వాన్ని చేనేత పై పన్ను తొలగించాలని కోరుతున్నామని తెలిపారు. చేనేత పై పన్నులు వేయమంటే అది గాంధీజీ సిద్ధాంతానికి విరుద్ధమని అన్నారు. చేనేత రంగాన్ని ప్రత్యేకంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వుందన్నారు. చేనేత రంగ బడ్జెట్ కేటాయింపులు తగ్గుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ చేనేత విధానాన్ని ప్రకటించి చేనేత రంగానికి అనేక పథకాలను, రాయతీలను ఇవ్వాలని కోరారు. చేనేతపై జీరో జీఎస్టీ మరియు జాతీయ చేనేత విధానంపై అన్ని రాజకీయ పార్టీలు తమ విధానాన్ని ప్రకటించాలని కోరారు.

# దేవాలయాల అభివృద్ధి కొరకై తోడ్పడుతున్న ఐక్యత ఫౌండేషన్

### ఫస్ట్ విడుత లక్ష రూపాయల చెక్కు అందజేత ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి



తలకొండపల్లి వార్త మిర్రర్ నవంబర్ 11 : కల్వకుర్తి నియోజకవర్గం లో దేవాలయాల అభివృద్ధి కొరకై తోడ్పడుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తలకొండపల్లి మండలం పుల్ సింగ్ తండ గ్రామపంచాయతీ పరిధిలో హనుమాన్ దేవాలయం కొరకై గత పోయిన నెలలో గ్రామ సర్పంచ లలిత రాజు నాయక్ గ్రామపంచాయతీ నాయకులు పెద్దలు స్థలదాత బిక నాయక్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ గారిని కలవడం ద్వారా స్పందించి గ్రామాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధికై అన్ని విధాల సహకరిస్తానని గ్రామ సర్పంచ్ లలితా రాజు గారికి హనుమాన్ టెంపుల్ కొరకై మూడు లక్షల రూపాయలు ప్రకటించడం జరిగింది అందులో భాగంగా ఫస్ట్ విడత ఒక లక్ష రూపాయలు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అందజేయడం జరిగింది గ్రామ సర్పంచ్ ఐక్యత ఫౌండేషన్ అడుగుజాడలో గ్రామ ప్రజలందరితో నడుస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ లలితా రాజు నాయక్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ మ్యాక భరత్ రెడ్డి బొల్లం శివ కొండల్ రమేష్ జగన్ మల్లయ్య గ్రామ పెద్దలు బిక్య నాయక్ వెంకటేష్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో హార్డ్వేర్ షాప్‌ను ప్రారంభించిన జడ్పిటిసి దశరథ్ నాయక్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో హార్డ్వేర్ అండ్ ప్లైవుడ్ షాప్ ని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. మండల కేంద్రంలో గణేష్, సురేష్ అనే యువకులు స్వయంకృషితో ఏర్పాటుచేసిన హార్డ్వేర్ షాప్ ను జడ్పిటిసి దశరథ్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా వైస్ చైర్మన్ మరియు స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ యువత ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలా ఎదిగినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని తెలిపారు. అనంతరం బాలాజీ సింగ్ షాపులో వస్తువులను కొనుగోలు చేసి బోని చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకటేష్ సర్పంచులు లక్ష్మీనర సింహారెడ్డి తులసి రామ్ నాయక్ రాములు యాదయ్య ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్ నాయకులు భిక్య సేవ్య శీను భీమన్ లక్పతి దూధ్య నరసింహ లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారు





## దివ్యాంగుడికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేయూత

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ కు సయ్యద్ ఫెరోజ్ అనే బాలుడు దివ్యాంగుడు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని పరామర్శించి,5 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కార్యక్రమంలో గాంధీనగర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఏజస్ అలీ,హెూటల్ శ్రీనివాసులు, రుక్మద్దీన్,ఉస్మాన్ ఖాన్,సుల్తాన్,గౌస్, అంజాద్ ఖాన్,మొహమ్మద్ రవుఫ్, చక్రపాణి,మహిముద్,ఆఫ్రోస్, పెరోజ్,బాబా,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,హసన్ ,షఫీ,తదితరులు పాల్గొన్నారు



## ఆపదలో అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని 11వ వార్డ్ ఆదర్శ నగర్ కాలనీ కి చెందిన కడారి పర్వతాలు అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి తక్షణ సాయం కింద 5000 వేల రూపాయల ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యులతో కలిసి మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్ ద్వారా ఆయన కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది సహాయం కోరి వచ్చిన పేద ప్రజలందరికీ ఐక్యత ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని, నిరుపేదలకు ఆపదలో అండగా ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా మృతిని కుటుంబ సభ్యులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసి చైర్మన్ రాంపాల్ నాయక్ , కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం మరియు ఫౌండేషన్ సభ్యులు మస్న గిరి,చంద్రశేఖర్ ,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అప్కారి వెంకటేష్, జంపుల భాస్కర్, కాలనీ వాసులు దుడ్డు పర్వతాలు,సముద్రాల వెంకటేష్, కిరణ్, దాసరి కుమార్ దితరులు పాల్గొన్నారు



## బూడిద బిక్షమయ్య గౌడ్ తండ్రి సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్. ఆత్మకూరు మండలం పారు పల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడిద బిక్షమయ్యగౌడ్ గారి తండ్రి బూడిద సోమయ్య మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కుందూరు జానారెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బిర్ల ఐలయ్య యాదగిరిగుట్ట ఎంపీపీ శ్రీశైలం లక్ష్మారెడ్డి భరత్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల

యాదాద్రి వార్తా మిర్రర్ : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సహకారంతో భువనగిరి మండలంలోని నమాతపల్లి గ్రామంలో మండల ప్రజాపరిషత్ నిధుల నుండి 5,00,000/- రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల-వెంకటస్వామి యాదవ్ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య,సర్పంచ్ ఎల్లంల శాలిని-జంగయ్య యాదవ్, ఎంపీటీసీ మట్ట పారిజాత-శంకర్ బాబు,ఎంపీటీసీలు రాసాల మల్లేష్ యాదవ్,రాంపల్లి కృష్ణ,బొక్క కొండల్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య,గ్రామ ఉపసర్పంచ్ పబ్బతి రాములు,,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,,గ్రామ ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామాలలోని గ్రంధాలయాలను అభివృద్ధి చేయాలి: బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ : గ్రామీణ ప్రాంతాల్లో మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయాలని అభివృద్ధి చేయాలని అన్నారు గ్రంథాలయాల్లో చదువుకునేందుకు బుక్స్ లేకపోవడం చదువుకునేందుకు వసతులు లేకపోవడం గ్రంథాలయాల్లో ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని గ్రంథాలయాల్లో చదువుకునే వసతులు లేక గ్రంథాలయాలకు రావడమే ప్రజలు మానేశారని అన్నారు ఈ నెల 14న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను పురస్కరించుకొని గ్రంథాలయాలు అభివృద్ధి చెందాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## పూర్తి ఇండ్ల నిర్మాణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత: చైర్మన్ ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి వార్త మిర్రర్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మాణం అవుతున్న పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన 1) తోగరి చెన్నమ్మ ఇంటి స్లాబ్ కోసం సిమెంట్ సికులు కంకర తన ట్రస్ట్ ద్వారా ఇప్పించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన తోగరి చెన్నమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య కాగుల కుమార్ బిక్షపతి శ్రీశైలం వెంకటయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు



## పైలాన్ పార్క్ సుందరీకరణ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ పట్టణ మున్సిపల్ కేంద్రంలోని పైలాన్ పార్క్ సుందరీకరణ పనులను శరవేగంగా తీర్చిదిద్దుతామన్నారు చౌటుప్పల్ ప్రజలు విశ్రాంతత కోసం వచ్చేటటువంటి వారికి పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి అతి త్వరలో పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మున్సిపల్ కమిషనర్ కె నరసింహారెడ్డి డి ఈ విశ్వేశ్వరరావు ఈ ఈ రేసు కుమార్ పాల్గొన్నారు

# బిజెపి నేత కూరెళ్ళ శీను ఆధ్వర్యంలో సమావేశం

చిట్యాల వార్త మిర్రర్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల స్థానిక లక్ష్మీ గార్డెన్ నందు బిజెపి నేత పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్లమెంట్ కన్వీనర్ బండారపు లింగస్వామి పాల్గొన్నారు. మాట్లాడుతూ జరగబోయే మోడీ పర్యటనలో భాగంగా తెలంగాణకు జరుగుతున్న అభివృద్ధి రైతులకు వరం 6,120 కోట్ల పెట్టుబడితో పునరుద్ధరణ రామగుండం ఎరువుల కర్మాగారం పునఃప్రారంభం 1000 కోట్లతో భద్రాచలం రోడ్,సత్తుపల్లి రైల్వే లైన్ 2200 కోట్లతో రహదారుల శంకుస్థాపన 9500 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం ఇవ్వబోతున్న సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శకుంతల ఫంక్షన్ హాల్లో ఎల్ సి డి స్క్రీన్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాని వీక్షించడానికి పెద్ద ఎత్తున రైతులు,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహా లింగం, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శీను,మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చికాలమెట్ల అశోక్,మైనార్టీ మోర్చా టౌన్ అధ్యక్షులు ఎండి సలీం,ఇడుగుల మల్లేష్,ఎస్సీ మోర్చా టౌన్ ప్రధాన కార్యదర్శి జిట్ట విష్ణు పాల్గొన్నారు



# విశ్వశాంతి కోసం పాస్టర్లు ఐక్యతతో పనిచేయాలి

**క్రిస్టియన్స్ అభివృద్ధికి సహకరిస్తాం ప్రజా ప్రతినిధులు దేవేందర్ నాయక్, హనుమంతు వెంకటేష్ గౌడ్, అంజి గౌడ్ జయప్రకాష్, యుపిసి జేపీసీ డైరెక్టర్ పొట్ట ఆదాం**

దేవరకొండ నవంబర్ 11 వార్త మిర్రర్ :: శాంతి మార్గంలో పయనించాలని యేసు యొక్క సూక్తిని విశ్వవ్యాప్తం చేయడం కోసం పాస్టర్లు కృషి చేయాలని బిషప్ సింగం అన్నారు. యునైటెడ్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ వెల్ఫేర్ అసోసియేషన్ దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో డివిజన్ పాస్టర్ సమావేశం శుక్రవారం అంజయ్య కాలనీలోని చర్చిలో జరిగింది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా యూపీసి జేపీసీ డైరెక్టర్ పొట్ట ఆదాం అధ్యక్షత వహించగా జరిగిన కార్యక్రమానికి బిషప్ సింగం మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో తన పర్యటన కొనసాగుతుందని అందులో భాగంగా దేవరకొండ లో జరిగే జేపీసీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని ప్రస్తుతం క్రిస్టియన్ చర్చిలపై దాడులు జరుగుతున్నాయని వీటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు . సంఘం స్థాపనలో పాస్టర్లలో ఐక్యత పొందించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమాజంలోని రాజకీయ విద్య మేధావి వర్గాలను క్రిస్టియన్ సమాజానికి పెద్దపీట వేసే విధంగా వారితో చేతనైనంత సహకారాలు తీసుకోవాలని అప్పుడే సమాజానికి యేసు యొక్క ప్రవచనాలు మరింత బలోపేతం అవుతాయని ఆయన తెలిపారు. జేపీసీ నేషనల్ అధ్యక్షులు రవికుమార్ జన్మదిన పాస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుపిసి జేపీసీ డైరెక్టర్ పొట్ట ఆదాం పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ నాగేల్లా కిస్టాపర్ డివిజన్ అధ్యక్షులు



సామెల్ ప్రసాద్ సామ్సంగ్ హాజరవ్వగా దేవరకొండ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ దేవేందర్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హనుమంత వెంకటేష్ గౌడ్ 18 వ వార్డు కౌన్సిలర్ వీరమోని అంజి గౌడ్ 10వ వార్డు కౌన్సిలర్ జయప్రకాశ్ నారాయణలు హాజరై పాస్టర్లకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా వారిని పొట్ట ఆదాం పాస్టర్లు ఘనంగా సన్మానించారు

# దేవరకొండ యూనియన్ బ్యాంక్ 104వ వార్షికోత్సవం

**బ్యాంకుల పురోగతికి కస్టమర్లే పునాదులు: వనమాలి లోకసాని పద్మా రెడ్డి**

**బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి:: బ్యాంక్ మేనేజర్ శంకర్**

**బ్యాంకు సిబ్బంది సేవలు వెలకట్టలేనివి కస్టమర్ :::ఇమ్మడి భద్రయ్య**

దేవరకొండ నవంబర్ 11 వార్త మిర్రర్: బ్యాంకుల పురోగతికి సహకరిస్తున్న కస్టమర్లకు బ్యాంకు సిబ్బందికి ఎప్పటికీ రుణపడి ఉంటామని దినదిన వర్తమానంగా 18 లక్షల కోట్ల వ్యాపారంతో యూనియన్ బ్యాంక్ అగ్ర గ్రామీగా నిలిచిందని దేవరకొండ యూనియన్ బ్యాంక్ మేనేజర్ శంకర్ అన్నారు . శుక్రవారం దేవరకొండ పట్టణంలోని పలువురు వ్యాపారవేత్తలు పాల్గొనగా దేవరకొండ యూనియన్ బ్యాంక్ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని యూనియన్ బ్యాంకులో వనమాలి పద్మా రెడ్డి ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి నీల పాండరయ్య మాట్లాడారు. యూనియన్ యూనియన్ బ్యాంకు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు లో కేకు కోసి మిఠాయిలు మంచి బ్యాంకు మేనేజర్ శంకర్ మాట్లాడుతూ గడచిన సంవత్సరాలలో యూనియన్ బ్యాంక్ 19 లక్షల కోట్ల వ్యాపారం నిర్వహించిందని ఇండియాలో తొమ్మిది వేల శాఖలు పనిచేస్తున్నాయని వీటితోపాటు ఇతర దేశాలలో నాలుగు బ్యాంకులు చలామణి అవుతున్నాయని 10 లక్షల కోట్ల డిపాజిట్లు7 కోట్ల లక్షల అడ్వాన్స్ ఖాతాదారుల నుండి తీసుకొని ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.. సెప్టెంబర్ ఆడిట్ బ్యాలెన్స్ సీట్లో యూనియన్ బ్యాంకు 18 వేల 48 కోట్ల రూపాయల లాభం వచ్చిందని ఆయన తెలిపారు. బ్యాంకు షేర్ విలువ 30 నుండి 66 కు



పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కస్టమర్లు ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ బ్యాంకు వార్షికోత్సవాలు తలపెట్టడం మంచి శుభసూచకమని ఖాతాదారులకు సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందుతున్న యూనియన్ బ్యాంక్ మరింత అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నీలపాండరాయ్య, వనమాలి లోకసాని పద్మా రెడ్డి, మాదిరెడ్డి సంధ్యారెడ్డి,జడ్పిటిసి బాలు నాయక్, స్టేట్ బ్యాంక్ సిబ్బంది ఎన్వీటి, డిప్యూటీ బ్రాంచ్ సెకండ్ మేనేజర్ ప్రజాపతి, ఆర్డిఓ సరిత, దీపక్, వివేక్, శంకర్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణపేదలకు రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధం



మిర్యాలగూడ వార్త మిర్రర్ : అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మీ రెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయము వద్ద బిసి ఉద్యోగ సంఘ నాయకులు, యువకులు ఈ బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము భారత రాజ్యాంగంలో, రాజ్యాంగ సవరణలో 15(4) 16(4) ఆర్టికల్స్ లో సామాజికంగా, విద్యా రంగంలో వెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలని ఉన్నది. కానీ ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించాలని ఎక్కడా లేదని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అనేవి రాజ్యాంగ విరుద్ధము. జనాభాలో 15% ఉన్న అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడినటువంటి అగ్రవర్ణ పేదలు ఎందరో తేల్చకుండానే , అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్ కల్పించటం ఏ ప్రాతిపదికన జరిగిందో వివరణ లేదు. అత్యున్నత న్యాయస్థానం ఆ తీర్పును కూడా పరిగణలోకి తీసుకోకుండా ఈడబ్ల్యూఎస్ వాళ్లకు 10% రిజర్వేషన్లు సమర్థనీయమని తీర్పు చెప్పటం ఎంతవరకు సమంజసము. అత్యున్నత న్యాయస్థానం తీర్పును పున పరిశీలన చేసి 15 మంది సభ్యుల ధర్మాసనానికి నివేదించి విచారించాల్సిందిగా కోరనైనది. తద్వారా జనాభాలో అధిక శాతం ఉన్న ఇతర వెనుకబడిన వర్గాల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించేటట్లుగా కేంద్ర ప్రభుత్వాన్ని అత్యున్నత న్యాయస్థానం తమ తీర్పు ద్వారా రిజర్వేషన్లుకల్పించాలని డిమాండ్ చేయనైనది. ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్,విద్యుత్ బిసి సంఘం డివిజన్ అధ్యక్షులు,బచ్చు రామచందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేశ్వర్లు గౌడ్, యోగేందర్, పోల గాని చంద్రాణి, జి రాజు, లింగయ్య యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**పల్లెప్రగతితో గ్రామాలు గుణాత్మక మైన మార్పు**

**సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న గ్రామాలు**

**అక్కంపల్లి గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**"మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

దేవరకొండ నవంబర్ 11 వార్త మిర్రర్ : టిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందాయి అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పిఏపల్లి మండలం అక్కంపల్లి గ్రామంలో "మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.అనంతరం అక్కంపల్లి గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర



రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,పీఏసీఏస్ చైర్మన్ వలపు రెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ,మండల ప్రధాన కార్యదర్శి తోటకురి పరమేష్,మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి,స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచులు శీలం శేఖర్ రెడ్డి, మద్దిమడుగు కర్ణయ్య,బొడ్డుపల్లి మహేందర్,శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## నిధులు మంజూరు చేయాలని వినతి

సరూర్ నగర్,వార్త మిర్రర్ నవంబర్ 11 : సరూర్నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ నేడు హెచ్ఎం డబ్ల్యు ఎస్ఎస్ బి అధికారి జిఎం బలరాంను కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో యుజిడి పైప్ లైన్ల నిర్మాణం, మరమ్మత్తులు, మెయింటెనెన్స్ తదితర అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని నేడు వినతిపత్రం అందజేశారు. పలుచోట్ల ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయాయని, నిధులు మంజూరైన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్

గడ్డిఅన్నారం, వార్త మిర్రర్,నవంబర్ 11 : మార్నింగ్ వాక్ లో భాగంగా గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పటేల్ నగర్ లో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

## కూసుకుంట్ల ను అభినందించిన కర్నాటి శ్రీనివాస్



యాదాద్రి, వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో విజేతగా నిలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి బొకే అందజేసి అభినందనలు తెలియజేసిన డాక్టర్ కర్నాటి శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు



## కల్వకుర్తిలో మౌలానా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మండలం లో భారతప్రభుత్వం మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రివర్యులు గౌ మౌలానా అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఈ రోజు కల్వకుర్తి మునిసిపల్ పరిధిలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించరు. ఇట్టి జయంతి కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ యాడ్మా సత్యం, మాజీ చైర్మన్ శ్రీశైలం పి ఏ సీ ఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, వైస్ చైర్మన్ షాహిద్, మనోహర్ రెడ్డి, విజయ్ గౌడ్,మునిసిపల్ కౌన్సిలర్స్ సూర్యప్రకాష్,బాలు, మధు, శ్రీనివాస్ యాదవ్, సైదులు గౌడ్,తహర్, శ్రీను మైనార్టీ నాయకులు ఖాదర్, హాసన్, ఖాదర్,తదితరులు పాల్గొన్నారు



## రియల్ ఎస్టేట్ ఆఫీసును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల పట్టణానికి చెందిన ఏర్పుల పరమేష్, కుక్కల మెహన్ నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీనరసింహ స్వామి రియల్ ఎస్టేట్ వ్యాపార కార్యాలయాన్ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి , మరియు కాటం వెంకటేశం, శీను, మాజీ ఎంపీపీ ఐలయ్య, కొసనం అశోక్ తదితరులు పాల్గొన్నారు

## చోరీ కేసులో నిందితుడు అరెస్ట్



రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని మడతపల్లి గ్రామంలో దొంగతనం కేసునీ రేగొండ పోలీసులు చేదించారు. గత నెలలో మడతపల్లి గ్రామానికి చెందిన చక్రపూ రాధిక % రాజు వృత్తి వ్యవసాయం ఇంట్లో దొంగతనం జరిగినట్లు రేగొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఎస్సై శ్రీకాంత్ రెడ్డి గురువారం వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో నడుచుకుంటూ వస్తున్న నిందితుడు పోలీసు వారిని చూసి పారిపోతుండగా అనుమానితుడిని అరెస్టు చేసి విచారించగా రాధిక ఇంట్లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల సిఐ పులి వెంకట్, రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి రేగొండ స్థానిక పోలీస్ స్టేషన్ లో నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. మడతపల్లికి చెందిన గంధం ఓదేలు % కొమురయ్య అనే వ్యక్తి రాధిక ఇంటి వెనకాలే నివాసం ఉంటున్నారు. ఆమె వస్తూ పోతూ ఉండే సమయాన్ని గమనించి ఓదెలు మధ్యాహ్నం రాధిక లేని సమయం చూసి ఆమె ఇంటి తాళం పగలకొట్టి బీరువాలోని ఐదు తులాల బంగారం ఆభరణాలు, రెండు తులాల పట్టీలు, రూ. పది వేల నగదు దొంగిలించాడు. అందులో నుండి నాలుగు వేల ఐదు వందల రూపాయలు ఖర్చు చేసినట్టుగా ఒప్పుకున్నాడు. శుక్రవారం నిందితుడిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు పంపినట్లు చిట్యాల సీఐ పులి వెంకట్ , రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## కారెక్కిన కాంగ్రెస్ యువ నేత నరసింహారావు

హుజూర్ నగర్ నవంబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో , నేరేడుచర్ల పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలోనేరేడ చర్లపట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నందీపాటి నర్సింహ టిఆర్ఎస్ పార్టీ లో జాయిన్ కావడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ప్రజా విధానాలు, శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి నాయకత్వం,అభివృద్ధి ని చూసి ఆకర్షితుడిని అయి పార్టీ లో చేరుతున్నట్టు తేలోయజేశారు, పార్టీ లో క్రమశిక్షణతో అంకితభావం తో పనిచేస్తానని ప్రమాణం చేస్తున్నని తెలియజేసారు ఎమ్మెల్యే సైదిరెడ్డి వీరికి టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించి ,అభినందనలు తెలియజేశారు. హుజూర్ నగర్ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి , నేరేడుచర్ల టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు & మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ చల్ల శ్రీలతరెడ్డి, గ్రంథాలశాఖ చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మన్ పెరబోయిన వీరయ్య పాల్గొన్నారు





## ఎస్సై కానిస్టేబుల్ క్వాలిఫై అయినవారికి షు టీషర్ట్స్ స్టడీ మెటీరియల్ అందించిన ఐక్యత పౌండేషన్

తలకొండపల్లి వార్తా మిర్రర్ నవంబర్ 11 : ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వివిధ గ్రామపంచాయతీలో ఎస్సై కానిస్టేబుల్ క్వాలిఫై అయినవారికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్ టీషర్ట్స్ స్టడీమెటీరియల్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాదాపల్లి గ్రామపంచాయతీలో ఎస్సై కనీసం క్వాలిఫై అయిన వారికి ఈరోజు షూస్ టీ షర్ట్స్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి ఎస్సై కానిస్టేబుల్ క్వాలిఫై అయిన వారు కటిక రాఘవేందర్ మదిగట్ల శిరీష పగడాల శేఖర్ విష్ణు కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాదాయపల్లి సర్పంచ్ హైమావతి రామస్వామి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ మ్యాక భరత్ రెడ్డి బోల్గం శివ కొండల్ మల్లయ్య రమేష్ జగన్ గ్రామ పెద్దలు ఇస్తారి ప్రభాకర్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ దత్తతతో చౌటుప్పల్ అభివృద్ధి సాధ్యం : వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్ వార్త మిర్రర్: టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దత్తతతో చౌటుప్పల్ కి మహర్దశ రానుంది అని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇచ్చిన మాటకు కట్టుబడటమే కాక తెలంగాణలో అభివృద్ధికి బాటలు వేసిన సృష్టికర్తలు కేసీఆర్ కేటీఆర్ అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కేటీఆర్ సహకారంతో చౌటుప్పల అభివృద్ధిలో ఒక దిక్సూచి నిలవబోతోంది అని అన్నారు. చౌటుప్పల సమాగ్రాభివృద్ధి కోసం అంచనాలు రూపొందించి జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి సహకారంతో కేటీఆర్ నివేదించనున్నట్లు తెలిపారు, ఊర చెరువు సుందరీ కరణ చెరువు వరద ముప్పు నుండి కాపాడేందుకు వరద కాలువ నిర్మాణం పురవ్యాప్తంగా సిసి రోడ్డు, డ్రైనేజీ పూర్తిస్థాయి నిర్మాణం, ప్రతి శివారు నివాసాలకి కూడా మిషన్ భగీరథ నీటిని అందించడం, డిగ్రీ కళాశాల, గాంధీ పార్కు ఆధునికరణ, నివాసాల పై ఉన్న విద్యుత్తు లైనులను తొలగించడం లాంటి వివిధ అభివృద్ధి పనులపై నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్మశాన వాటిక, నాగులకుంట సుందరీ కరణ మరో 8. కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం కొనసాగుతుందన్నారు. టియుఫ్ ఐడిసి కింద మంజూరైన 20. కోట్లతో ప్రధాన లింకు రోడ్లు సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణానికి టెండర్ దశలో ఉందన్నారు. తంగడపల్లి రోడ్డు పూర్తి కావస్తుందని మరో పది రోజులలో పనులు పూర్తికాగానే సెంట్రల్ లైటింగ్ పనులు చేపడతామన్నారు. చిన్నకొండూరు రోడ్డు నిర్మాణం 18.కోట్లు మంజూరు అయ్యాయని, టెండర్ అయిపోయిందని త్వరలో పనులు చేపడతామన్నారు. చిన్నకొండూరు రోడ్డు పూర్తి కాగానే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెన్ రెడ్డి రాజు తెలిపారు.

# ఫుల్ సింగ్ తండాలో హనుమాన్ దేవాలయానికి 1.00.000 రూపాయల చెక్కును అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఫుల్ సింగ్ తండ గ్రామపంచాయతీ పరిధిలో హనుమాన్ దేవాలయం కొరకై గత పోయిన నెలలో గ్రామ సర్పంచ లలిత రాజు నాయక్ గ్రామపంచాయతీ నాయకులు పెద్దలు స్థలదాత బిక నాయక్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ని కలవడం ద్వారా స్పందించి గ్రామాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధికై అన్ని విధాల సహకరిస్తానని గ్రామ సర్పంచ్ లలితా రాజు కి హనుమాన్ టెంపుల్ కొరకై మూడు లక్షల రూపాయలు ప్రకటించడం జరిగింది అందులో భాగంగా ఫస్ట్ విడత ఒక లక్ష రూపాయలు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అందజేయడం జరిగింది గ్రామ సర్పంచ్ ఐక్యత ఫౌండేషన్ అడుగుజాడలో గ్రామ ప్రజలందరితో నడుస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ లలితా రాజు నాయక్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ మ్యాక భరత్ రెడ్డి బొల్గం శివ కొండల్ రమేష్ జగన్ మల్లయ్య గ్రామ పెద్దలు బిక్య నాయక్ వెంకటేష్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు



# కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి లక్ష్యం

### విద్య, వైద్యం, ఉపాధితో ముందు

### ఐక్యత ఫౌండేషన్ అధినేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం అందరికీ రాదని మనకు దక్కినందుకు గౌరవంగా భావిస్తున్నానని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.ప్రజా సేవ చేసే భాగ్యం అందరికీ రాదు. వందల కోట్లు ఉన్నవారు సైతం కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయరు. వంద ఎకరాల భూములు కార్పొరేట్ స్థాయి పరిశ్రమలు ఎన్ని ఉన్నా తమ వరకే పరిమితంగా ఉంటారు. ప్రజాసేవ చేయాలన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వంటి వారు సమాజంలో కొందరే ఉంటారు. కల్వకుర్తి నియోజకవర్గం లో ఐక్యత ఫౌండేషన్ ద్వారా వారు చేస్తున్న సహాయం ప్రజాప్రతినిధులను నివ్వెర పరుస్తున్నాయి. ప్రభుత్వాలకు సమాంతరంగా సేవలు చేయడం అంటే అది మామూలు విషయం కాదు. ఉన్నత చదువులు చదివి సంపాదించిన డబ్బులో కొంత ప్రజా సేవకు ఉపయోగించడం ఆనందంగా ఉందంటున్నారు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఉన్నత చదువులు చదివి వందల ఎకరాలు ఉన్నా భూస్వాములు ఏమి కాదు. అలాగని సంస్థానాలుగా ఉండి కోట్లు సంపాదించిన వాళ్లు అసలే కాదు. కష్టపడి ఉన్నత చదువులు చదివారు. ఉద్యోగరీత్యా అమెరికాకి వెళ్లాడు కొన్ని సంవత్సరాలుగా అక్కడే ఉండి పలు కంపెనీలను నిర్వహించాడు. కోట్లు సంపాదించిన సొంత గడ్డకు సేవ చేయడంలో ఉన్న తృప్తి ఎందులో ఉండదని సొంత గడ్డకు వచ్చారు. ఇక్కడి సమాజాన్ని పరిశీలించారు. మనిషికి ఎంత డబ్బు ఇచ్చినా ఉపయోగం లేదు అని గమనించారు. అందుకే విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను కల్పించాలని అనుకున్నారు. పేదలకు విద్య అందిస్తే వారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు అందుకే బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉన్నత చదువులు చదవడానికి ఫీజులు కట్టడానికి లేకపోయినా సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి సొంత ఖర్చులతో విద్యను పేద విద్యార్థులకు అందేలా చేశాడు. అందుకే సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టాడు. శుద్ధ జలాలు పంపిణీ ,బాత్రూం లు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు తదితర వాటిని పాఠశాలలకు సమకూర్చాడు. మెడిసిన్, ఇంజనీరింగ్ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు పేద విద్యార్థులు అయితే వారికి ఆర్థిక సహాయం తనవంతుగా అందిస్తున్నాడు. నూతనంగా ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ జాబులకు వెళ్లేవారికి ఉచితంగా శిక్షణ డ్రెస్ కోడ్ లు వంటివి బూట్లు, టీ షర్ట్స్ అందిస్తున్నాడు తన సొంత డబ్బులతో కోట్లతో గ్రామాల అభివృద్ధి కోసం నిరంతర కృషి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికీ గ్రామాల రూపురేఖలు మారలేదు. తెలంగాణ వచ్చి 8 ఏళ్లు అయినా స్వరాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదు. అందుకే సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి తన వంతు సహకారం అందిస్తున్నాడు. దేవాలయాల నిర్మాణంతోపాటు శిథిలమైన వాటిని పునర్నిర్మాణానికి చేయూత ఇస్తున్నాడు. గండివీడు మండలం చౌదర్పల్లిలో నూతనంగా ఐదు కోట్ల రూపాయలతో హనుమాన్ దేవాలయం నిర్మిస్తున్నాడు అంటే అతని పట్టుదల ఏ పాటిదో మనకు తెలుస్తుంది. కల్వకుర్తి నియోజకవర్గం లో సైతం దేవాలయాల పునరుద్ధరణ చేపడుతున్నాడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేని పేద ప్రజలు అనేకమంది ఉన్నారు. అందుకే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి అని ఆయన ఆకాంక్షిస్తున్నారు. అందుకే గతంలోనే చౌదర్పల్లిలో ఆయన సొంత ఖర్చులతో ఆస్పత్రి నిర్వహిస్తున్నాడు. ప్రతి గ్రామంలో ఒక ప్రాథమిక ఆసుపత్రి ఉంటే పేద ప్రజలకు వైద్యం అందుతుంది అని వారు ఆకాంక్షిస్తున్నారు. వైద్యం ఉచితంగా అందిస్తే పేద ప్రజలకు ఎటువంటి ఖర్చులు ఉండవు అని రాఘవేందర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి రంగాలపై ఆయన దృష్టి సారించారు విద్య, వైద్య%శీ% తోపాటు ఉపాధి లేకుండా యువత మనుగడ సాధించలేదు అన్నది ఆయన అభిప్రాయం, అందుకే ప్రభుత్వాలు యువతకు ఉపాధి కల్పించే దిశగా పని చేయాలి అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఅంటున్నాడు. తన చేతుల మీదుగా అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించాడు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న అనేక కార్యక్రమాలకు యువతను స్వచ్ఛంద సేవ చేయిస్తూ వారికి అండగా నిలుస్తున్నాడు.

#### ప్రత్యక్షరాజకీయాలలోకి సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి వస్తే

సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యతను ఫౌండేషన్ ద్వారా పరిమితంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. విస్తృతంగా సేవలు చేయాలి అంటే ప్రభుత్వ ప్రజాప్రతినిధులుగా ఉండాలి అప్పుడే భారీ స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చు. ముఖ్యంగా ప్రాజెక్టులు ,జాతీయ రహదారులు డబుల్ బెడ్ రూములు కులవృత్తులను చేయూత వ్యవసాయ రంగానికి సబ్సిడీలు వంటివి అందాలి అంటే తప్పనిసరిగా ఎమ్మెల్యేగా గెలవాలి. అప్పుడే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది. అందుకే ప్రజా ప్రతినిధిగా సామాజిక సేవ చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిపించాలని కల్వకుర్తి కల్వకుర్తి నియోజకవర్గం ప్రాంత ప్రజలు కోరుతున్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని కల్వకుర్తి నుండి అసెంబ్లీకి పంపించడమే కల్వకుర్తి ప్రాంత ప్రజల లక్ష్యమని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు అంటున్నారు

# ట్రాన్స్ఫార్మర్ దొంగల ముఠా అరెస్ట్ చేసి దొంగల నుండి దాదాపు 500 కేజీల కాపర్ వైర్ స్వాధీనం కోరుట్ల పోలీస్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 11 : జగిత్యాల జిల్లాలోని కోరుట్ల వెలగటూరు రాయికల్ బీర్పూర్ జగిత్యాల్ ఇబ్రహీంపట్నం ధర్మపురి కమ్మర్పల్లి మరియు మెట్పల్లి పిఎస్ పరిధిలోని గ్రామాలను విద్యుత్ శాఖ వారు వ్యవసాయ భూముల గురించి ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లను ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన నిందితులు సల్వాల అనిల్ 33 సంలు గంధంగంగాధర్44సంలు మామిడిపల్లి గంగాధర్ 47 సంలు అల్లెపు రమేష్ యూసఫ్ నగర్ అనువారందరూ ముఠాగా ఏర్పడి రాత్రుల సమయంలో వ్యవసాయ భూముల గురించి ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లను దొంగిలించి వాటిలో గల కాపర్ వైర్ వైండింగ్ను అమ్మి సొమ్ము చేసుకుందామని వీరందరూ కలిసి పలు దొంగతనాలకు పాల్పడినారు. వీరు మొత్తం 16 నేరాలు 24 ట్రాన్స్ఫార్మర్లు దొంగతనాలకు పాల్పడినారు. వీరిని కోరుట్ల శివారులోని కేదార్ గార్డెన్ వద్ద అదుపులోకి తీసుకొని వీరు నుండి కాపర్ వైర్ మరియు రెండు మోటార్ సైకిల్లను స్వాధీనపర్చుకోనైనది. ఇట్టి వరస దొంగతనాలకు పాల్పడుతున్న మూటను మెట్పల్లి డి.ఎస్.పి రవీందర్ రెడ్డి మరియు మరియు కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు, ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి కోరుట్ల ఎస్సై సతీష్, ఎస్ఐ శ్యామరాజు ,ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమా సాగర్ ఎస్సై మేడిపల్లి,మరియు సిబ్బంది పురుషోత్తం



,చంద్రశేఖర్, గట్టు శీను, హలీంలు నిందితులను పట్టుకోవడం జరిగింది వీరి నుండి దొంగిలించిన సొత్తును స్వాధీనపరచుకోనైనది. దొంగలను పట్టుకున్న అధికారులను మరియు సిబ్బందిని సీఐ రాజశేఖర్ రాజు, కోరుట్ల అభినందించి వీరికి రివార్డుల గురించి ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని విలేకరుల సమావేశంలో వెల్లడించినారు.

# దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆశీర్వాదం తీసుకున్న మర్రిచెట్టుతండా సర్పంచ్ ,దేవరకొండ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీను నాయక్

## జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకోబోతున్న మర్రిచెట్టుతండా సర్పంచ్

దేవరకొండ నవంబర్ 11 వార్త మిర్రర్ : ఈనెల 13 తేదీన రాజధాని న్యూ ఢిల్లీలో జరిగే జాతీయ 3వ నేషనల్ జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు ను అందుకోబోతున్న సందర్భంగా శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ని కలిసి ఢిల్లీ కి బయలు దేరుతున్న సందర్భంగా దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా సర్పంచ్ ,దేవరకొండ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీను నాయక్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు బాగస్వాములు కావాలని ఆయన సూచించారు.శ్రీను నాయక్ ను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అభినందించారు.



# టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచుకున్న 100 కుటుంబాలు

## టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



పీ.ఏ.పల్లి నవంబర్ 11 వార్త మిర్రర్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పిఏపల్లి మండలం కేశంనేనిపల్లి గ్రామానికి చెందిన 100కుటుంబాలు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.టీఆర్ఎస్ లో చేరిన నాయకులను కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో లక్ష 60వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు.రైతులకు అండగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని అన్నారు. దశాబ్దాల భూవివాధాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెలుగురి వల్లపు రెడ్డి, టి.వి.ఎన్ రెడ్డి,తోటకురి పరమేష్, అర్వపల్లి నర్సింహ,ఎర్ర యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పకుండా హామీలు నెరవేరుస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**7.50.000 వేల రూపాయలు ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్**

**శ్రీకృష్ణ యాదవ సంఘానికి 2.00.000 రూపాయల చెక్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్**



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలో శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యుల కోరిక మేరకు గత నెలలో శ్రీ మల్లికార్జున స్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల నిర్మాణం కోసం 7లక్షల 50వేల రూపాయల హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతగా 2 లక్షల రూపాయలు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది సహృదయంతో వారు సమకూర్చిన రూ లతో టైల్స్ బండలు వేయడం జరుగుతుందని యాదవ సంఘం నాయకులు తెలిపారు ఈ సందర్భంగా అడిగిన వెంటనే మా యాదవుల విజ్ఞప్తి మేరకు మా దేవాలయాల నిర్మాణానికి సహకరిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి మా యాదవ సంఘం కులస్తులందరం ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలుపుతూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం, ముక్కరి కృష్ణయ్య, తోట మల్లేష్, ఆప్కారి వెంకటేష్, జెనిగల గిరి, తోట శ్రీను, దుడ్డు పర్వతాలు, సముద్రాల వెంకటేష్, ముక్కరి వెంకటేష్, ఫోటో స్టూడియో వెంకట్, వెల్డింగ్ నారాయణ, టిల్లు యాదవ్ ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, మస్న గిరి, చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, జంతుక రాజు, జంపుల భాస్కర్, కొండల్ యాదవ్, యాదవ సంఘం నాయకులు తోట శివ, అల్లాజి, యాదయ్య, దొడ్డు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం చేపట్టాలని ఏబీవీపీ నిరసన దీక్ష

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో కళాశాల సొంత భవనం చేపట్టాలని ఆమనగల్లు బస్టాప్ దగ్గర ఏబీవీపీ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చాలా సంవత్సరాలుగా కళాశాలకు సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం వెంటనే చేపట్టాలని ఏబీవీపీ నిరసన దీక్ష డిమాండ్స్ 1.చాల సంవత్సరాలుగా కళాశాల సొంత భవనం లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలి 2.ఎమ్మెల్యే తమ హామిని వెంటనే నిలబెట్టుకోవాలని ఏబీవీపీ డిమాండ్ 3.2018 లో ఎలక్షన్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెంటనే చేపడతామని చెప్పడం జరిగినది 4.ఇప్పటివరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం లేద 5.వెంటనే విద్యార్థులకు జూనియర్ కళాశాల భవనం నిర్మించాలని మా యొక్క మనవి 6.లేనిచో గౌరవ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ రాజీనామా చెయ్యగలరు అని కోరుచున్నాము. పూర్వ ఏబీవీపీ నాయకుల పోరాట పటిమ వల్లనే గతంలో ఆమనగల్లు పట్టణానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు అయిందని గుర్తు చేశారు, త్వరగతిన భవన నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ కార్యదర్శి గోరటి భారత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లండం



మల్లేష్, సంయుక్త కార్యదర్శి పురుగుల శివకుమార్, కోట్ర సురేష్, ముక్తాల సాయి, నరేష్ గౌడ్, శ్రీధర్, భారత్, మల్లేష్, శివ (కన్నా), సాయి, శంకర్, రాము, శివ చారి సురేష్, తరుణ్, వంశీ, చరణ్ బన్నీ, మరియు కళాశాల విద్యార్థులు, ఏబీవీపీ పూర్వ నాయకులు, శ్రీకాంత్ సింగ్, సుందూర్ శేఖర్, తల్లోజు విజయ్ కృష్ణ, ఎర్రవోలు శ్రీను, వరికుప్పల శ్రీనివాస్, ఎర్రవోలు మహేష్, పాతకోట శ్రీశైలం, పద్మ ప్రశాంత్, పాతకోట శివ, జల్లేల శివ యాదవ్ మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## పరామర్శ

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 11 : కోరుట్ల పట్టణంలోని విపంచి చిట్ ఫండ్ మేనేజర్ దురిశెట్టి లక్ష్మీ నారాయణ.అనారోగ్యంతో బాధపడుతుడగా ఈ రోజు వారీ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి లను అడిగి తెలుసుకొని వారిని పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు .వారి వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం. కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపల్ రెడ్డి.శంకర్. నారాయణ తదితరులు ఉన్నారు.



## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకమండలి సమావేశం

చిట్యాల వార్తా మిర్రర్ : చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో ఉన్న వెంచర్స్ లో గ్రామపంచాయతీ కి రావాల్సిన 10% ల్యాండ్ వివరాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకమండలి సమావేశంలో సర్పంచ్ ,పంచాయతీ కార్యదర్శి కు మెమోరాండం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి సీనియర్ నాయకులు ఎండి జాంగిర్ భీమిడి చంద్రారెడ్డి సింగల్ విండో డైరెక్టర్ కూరాకుల అంజయ్య పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని కలిసి సన్మానం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఉప ఎన్నికల్లో విజయనుసారంగా జనగామ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆయనను కలిసి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం పెంటయ్య,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజయ్య, గ్రామ శాఖ యువజన ప్రధాన కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి చుక్క ఎల్లయ్య పాల్గొన్నారు



## ప్రమాదంలో గాయపడి నడవలేని వ్యక్తికి ట్రై సైకిల్ని అందజేసిన బిఎల్ఆర్

మిర్యాలగూడ వార్తమిర్రర్ : ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై నడవలేని స్థితిలో ఉన్న నిరుపేద మిర్యాలగూడ పట్టణంలోని బాలాజీ నగర్ కు చెందిన రామలింగానికి ట్రై సైకిల్ ని సామాజికవేత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి శుక్రవారం బాలాజీ నగర్ లోని సివిల్ సప్లై గోదాం వద్ద బాధితునికి అందజేశారు. రామలింగం ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తూ యాక్సిడెంట్లు జరగటంతో నడుము క్రింది భాగం చచ్చిబడపోయి నడవలేని స్థితిలో మంచానికి పరిమిత అయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ తోపాటు ఎన్నారై గుమ్మిత నవీన్ రెడ్డి బాధితునికి ట్రై సైకిల్ తో పాటు బాధితుడి ఆసుపత్రి వైద్యానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఏడవ వాడు కౌన్సిలర్ నాగలక్ష్మి, వార్డ్ ఇన్చార్జి నాయకులు పాతూరి ప్రసాద్, శరత్, ఆమనగల్ సర్పంచ్ ప్రవీణ్ ఇంద్ర కుమార్ ,సివిల్ సప్లై హమాలీ నాయకులు, బాలాజీ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా గుడిపల్లి గ్రామానికి చెందిన గోలి నాగరాజు



పీ. ఏ.పల్లి నవంబర్ 11 వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఎన్నుకున్నారు. ఎన్నికల్లో భాగంగా నల్గొండ జిల్లా ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా గుడిపల్లి గ్రామానికి చెందిన గోలి నాగరాజుని, ప్రధాన కార్యదర్శిగా బూరుగు సైదులుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నిక అనంతరం జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు మాట్లాడుతూ కమిటీ ఎన్నికకు సహకరించిన నల్గొండ జిల్లా ఆరోగ్యమిత్రల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించినందుకు గాను ఆరోగ్యశ్రీ ఉద్యోగుల హక్కుల కోసం అనుక్షణం పనిచేస్తామన్నారు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు రావడానికి కృషిచేసిన ఆరోగ్యశ్రీ ఉద్యోగస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు

# అమంగల్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం

## అమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

## ఆమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గం చైర్మన్ నాగపురం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి గా చేయవలసిందిగా ప్రణాళికలో గురించి చర్చించడం జరిగింది మరియు రైతులు వారి ధాన్యాన్ని దళారులకు అమ్మే మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధర రూపాయలు 2060 రూపాయలు పొందాలని సూచించారు ధాన్యం అమ్మిన డబ్బులు రైతుల ఖాతాలో వారం రోజులలో జమ చేయబడుతుందని సూచించారు మరియు రైతులు పత్తిని కూడా దళారులకు అమ్మి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపూర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు పత్తిని తానే 8.1 ఉండేలా చూసుకొని బిన్నింగ్ మిల్లుల వద్ద గిట్టుబాటు ధర పొందాలని తెలిపారు ఈ



సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ డైరెక్టర్ నిరంజన్ చంద్రశేఖర్ రమేష్ నాయక్ కాసుల కృష్ణయ్య శ్రీనివాసులు మాడుగుల పిఎసిఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి అమంగల్ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్ మరియు మార్కెట్ కార్యదర్శి ఎం సరోజ సూపర్వైజర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



## పార్థిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మునిసిపాలిటీ ఆదర్శ నగర్ కాలనీ కి చెందిన కదారి పర్వతాలు అకస్మాత్తుగా మ్రుతి చెందారు. విషయం తెలుసుకున్నా అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ అయన మృత ధేహానికి పూల మాల వేసి, కుటుంబీకులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోనా జైరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా నిరంజన్ గౌడ్, ఎనమల రమేష్, ప్రసాద్,శ్రవణ్, నగేష్ మరియు యాధవ కులస్థులు,కార్యవర్గం పాల్గొన్నారు



## శ్రీ చైతన్య టెక్నోస్కూల్లో కంటి పరీక్షలు

హుజూర్ నగర్ నవంబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణం లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో శుక్రవారం యాజ్ ఏ పార్ట ఆఫ్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం హెల్ది లైఫ్ హెల్త్ మైండ్ లో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణ తెలిపారు. విద్యార్థులకు డాక్టర్ మల్లిక కంటి పరీక్షలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు కోఆర్డినేటర్ ఉమేష్ పాఠశాల ప్రిన్సిపల్ వెంకటరమణ డీన్ ప్రేమ్ సాగర్ యించార్జ్ శ్రీనివాస్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# బుగులోనిలో భక్తుల కోలాహలం

## కిటకిటలాడిన వెంకటేశ్వర స్వామి సన్నిధి

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న.. జిల్లా సీఈవో రఘువరన్



రేగొండ: వార్త మిర్రర్ :రేగొండ మండలం తిరుమలగిరి శివారు శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు గత ఐదు రోజుల నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ జాతరకు స్వామివారి దర్శన కోసం పలువురు ప్రజాపతి నిధులు, ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. శుక్రవారం జాతర సందర్భంగా భూపాలపల్లి సీఈవో రఘువరన్ జాతరకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. సీఈవో రఘు వరన్ రావడంతో ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్, చైర్మన్ కడారి జనార్ధన్ ఎదురెళ్లి ఘన స్వాగతం పలికి పూజారి కురుమాచలం వెంకటేశ్వర్లతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా రఘువరన్ కు శాలువా కప్పి సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సీఈవో రఘువరన్ తో పాటు ఎంపీడీవో గొడిశెల సురేందర్ గౌడ్, మండల పరిషత్ అధికారులు తదితరులు ఆయన వెంట ఉన్నారు. జాతర సజావుగా జరిగేందుకు స్థానిక ఎస్సై ననుగంటి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు బందోబస్తు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం జరిగిన జాతరకు చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్ తో పాటు, చిట్యాల, టేకుమట్ల ఎస్ఐలు గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్, చల్ల రాజు లు పోలీస్ సిబ్బంది చేత బందోబస్తు నిర్వహిస్తున్నారు. జాతరకు నలుమూలల నుంచి ఇతర జిల్లా నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో రావడంతో వన్ ఏర్పాటు చేసి ఇలాంటి ఇబ్బందులు జరగకుండా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ముందుజాగ్రత్తలు తీసుకొని అసౌకర్యం లేకుండా జాతరను సజావుగా జరిపేలా చేస్తుండడంతో పాటు, జాతరలో వైద్య సిబ్బందిడాక్టర్,నిహారిక క్యాంపు ఏర్పాటు చేసి భక్తులకు కావాల్సిన మందులను సరఫరా చేస్తున్నారు.



## ఆపదలో ఉన్న కార్యకర్తను ఆదుకోండి నేనున్నాను: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల లింగస్వామి.

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు చిలువేరు యాదయ్య గారి కుమారుడు చిలువేరు మచ్చందర్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే స్పందించి తన ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ తక్షణసాయంగా 50 వేల రూపాయలను అందించి బిజెపి నేత ఉప్పల లింగస్వామి తో మాట్లాడి ఆపదలో ఉన్న కార్యకర్తని ఆదుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో రసాల వెంకటేష్ రాసాల యాదయ్య బద్దం యాదయ్య బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాంపూర్ గ్రామంలో 63 ఇండ్ల నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

### జడ్పీటిసి ఉప్పల వెంకటేష్

### పేద ప్రజల నమ్మకం జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 63 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన 1) నిమ్మల సాకలి శీను తండ్రి పేరు వీరయ్య ఇంటి స్లాబ్ కోసం సిమెంట్ సికులు కంకర ఇప్పించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జెడ్పీటిసి ఉప్పల వెంకటేశ్ ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మల సాకలి శీను కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎన్న%శీ% మోహన్ రెడ్డి మనోహర్ నాయకులు బోదాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో సిడిపి పనులు ప్రారంభం

### సంఘటనపల్లి కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డు సంకటనిపల్లిలో అండర్ డ్రైనేజి పనులను కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో సి డి పి నిధులతో రూ.10లక్షలతో దాదాపు 360 మీటర్ల వరకు ఈ పనులను చేపడుతున్నామని కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య తెలిపారు. దావా ధనుంజయ, అనంత రాములు, శేఖర్ రెడ్డి,సూర్యనారాయణ,పర్వతాలు,భాగ్యమ్మ,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు



## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సన్మానించిన నల్లబోతు చైతన్య యాదవ్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల మహమ్మదాబాద్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఎంపిటీసీ శివరాత్రి కవిత విద్యా సాగర్ ,సర్పంచు సునీత ప్రముఖ రెడ్డి ,ఉపసర్పంచ్ మునుగాల మాధురి సమరసింహ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు పచ్చిపాలా పాపయ్య ,వార్డ్ సభ్యులు నల్లబోతూ చైతన్య ,పచ్చిపాలా రత్నమాల ,ముత్యాల శ్రీను , నాయకులు గూడూరు లక్ష్మారెడ్డి ,భుజంగ రెడ్డి గోసుల శంకర్ ,రఘు మోహన్ రెడ్డి ,రవీందర్ రెడ్డి ,సూర్య కాంత్ రెడ్డి ,అంజి రెడ్డి ,నరేందర్ పాల్గొన్నారు



## ఉత్తమ అవార్డు గ్రహీత రాఘవేందర్ కు అభినందనలు

### టిఆర్ఎస్ నేత తాజ్పూర్ శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి రూరర్ పోలీస్ స్టేషన్ విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన రాచకొండ సిపి చేతుల మీదుగా అవార్డు అందుకున్న భువనగిరి రూరర్ ఎస్సై రాఘవేందర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు తాజ్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి తాజ్పూర్ శ్రీనివాస్



## మహా చండీయాగం



పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానములో కార్తీక మాసోత్సవ వజ్రగ్రధిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ మహాఅన్నదాన మహొత్సవములు అత్యంత వైభవముగా శైవాగమో క్తముగా ప్రముఖ శైవాగమ పండితులు కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్య త్వమున నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గద్ద వెంకటేశ్వర్లు తెలిపారు. సుప్రభాతసేవ,, మహాన్యాసపూర్వక విశేషోత్సవము, కందుకూరి రోజా శ్రీధర్ మహాఅన్నదానం నిర్వహించారు. సా.6గం,ఆకాశదీపోత్సవము,చతుర్వేద పారాయణము, దీపోత్సవము నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా చండీయాగం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మాలపల్లి నాగభూషణ్ శర్మ , వంశాను గత అర్చకులు, కె. వెంకటయ్య కార్య నిర్వహణ అధికారి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు అండగా ఉంటా ఫ్లెమింగ్ లాబొరేటరీస్ లిమిటెడ్ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 11 : మెదక్ జిల్లా, శివ్వంపేట్ మండల పరిధిలోని నవాబ్ పేట్ గ్రామంలో జరిగిన ఫ్లెమింగ్ లాబొరేటరీస్ లిమిటెడ్ జనరల్ బాడీ మీటింగ్ లో ఈరోజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే యూనియన్ ప్రెసిడెంట్ కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సమావేశంలో కార్మికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు, కార్మికులకు ఏ ఇబ్బంది ఉన్నా యాజమాన్యంతో రాజీలేని పోరాటం చేసి పరిష్కరించేలా కృషి చేస్తానని మాటిచ్చారు, అనంతరం యూనియన్ లో కొత్తగా చేరిన 20 మంది కార్మికులకు మెంబర్ షిప్ కార్డులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంతు చంద్ర గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చంద్రగిరి నగర్ లో ఆయేషా డయాగ్నోస్టిక్ సెంటర్‘ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 11 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ‘ఆయేషా డయాగ్నోస్టిక్ సెంటర్‘ను గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది

### జాతీయ విద్యా దినోత్సవం శుభాకాంక్షలు

పరకాల : వార్త మిర్రర్ : జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను మాట్లాడుతూ విద్య వలన మనకు రెండు అవసరాలు ఉంటాయని అందులో ఒకటి జీవనోపాధీ కల్పించేది అయితే రెండవది సమాజంలో సంస్కారవంతంగా ఎలా జీవించాలో నేర్పేదే విద్య అని, అన్నదానం ఆకలిని తీర్చగలిగితే అక్షర దానం అజ్ఞానాన్ని తొలగిస్తుందని అన్నారు. చదువు చేదుగా ఉంటుంది కానీ చదువు ఇచ్చే ప్రతిఫలాలు ఎప్పుడు తీయగా ఉంటాయని, విద్య నీడలాంటిదని దాన్ని మననుంచి ఎవ్వరు వేరుచేయలేరని అన్నారు. మన తెలివికి పదును అక్షరం, మన విజ్ఞానానికి మూలం అక్షరం, మన విజయానికి మార్గం అక్షరం, మన అక్షరమే మన కుటుంబానికి బలమని, ఇది మరిచిపోనివాడే ఎప్పటికయినా ధనవంతుడు కాగలడని, విద్యను దాచుకోవడంకన్నా అందరికీ పంచడం వలన మరింత పెరుగుతుందని, ప్రతి ఒకరూ విద్యనభ్యసించి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని అని అన్నారు.



## బాధిత కుటుంబాని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సభ్యులు చంద్రశేఖర్ రమేష్ నాయక్

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం లోని నాగిళ్ళ గ్రామం లో అత్యంత నిరుపేద కుటుంబంలోని కనీసం ఇల్లు కూడా లేనటువంటి హైదరాబాద్ లో కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న సాటు పర్వతాలు యాదవ్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది వారి కి అంత్యక్రియల కర్చుల కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5000/ రూపాయల తక్షణ సహాయం అందించారు. ఫౌండేషన్ సభ్యుల ,చంద్రశేఖర్,రమేష్ గౌడ్,తిరుపతి,మరియు గ్రామస్థులు మహేష్ ,విష్ణు,జంగయ్య, అంజయ్య ,భాస్కర్,శివరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## కొట్ర తండాలో బాధిత కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఆర్థికసాయం పేదలకు అండగా నిలుస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సభ్యులు రమేష్ నాయక్ చంద్రశేఖర్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని కొట్ర తండా కు చెందిన ఇస్లావత్ రవి నాయక్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ.5000/-రూపాయలను సమకూర్చారు. ఆయన తరుపున గురువారం ఫౌండేషన్ సభ్యులు పల్గుతండా రమేష్ నాయక్, కొండల్ యాదవ్, మల్లయ్య,రమేష్ గౌడ్ లు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరి నాగరాజు గౌడ్, స్థానిక నాయకులు వెంకటేష్ నాయక్, రాజు నాయక్, కృష్ణ, శ్రీను, మురళీ, రంజిత్, ఆంజ్యా ఉన్నారు

## క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలి: కౌన్సిలర్ జయంతి లాల్



పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలోని ఎన్సిసి మిషన్ భగీరథ సమస్త వారు వారి ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని 21 వ వార్డు కౌన్సిలర్ ఆర్పి జయంతి లాల్ మున్సిపల్ కార్యాలయంలోని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జయంతి లాల్ మాట్లాడుతూ. గతంలో పాత నల్లాలు ఉన్న గృహ యాజమాన్యాలకు కొత్త నల్ల కలెక్షన్లు ఇవ్వకుండా కమర్షియల్ అనే పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. పురపాలక అధికారులు క్షేత్రస్థాయిలో ఎలాంటి పర్యటనలు పర్యవేక్షణ చేయకుండానే కుర్చీలకు పరిమితమై కేవలం వాట్సాప్ గ్రూప్ లలో పెట్టినప్పటికీ కూడా పట్టించుకోవడం లేదు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే సమస్యలపై చర్యలు తీసుకోవాలని జయంతి లాల్ అన్నారు.

## మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వివిధ పార్టీ నాయకులు



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిలో శ్రీ కనకదుర్గమ్మవారి సెంటర్ లో ఐమాక్స్ ఎల్ఈడి లైట్లు నూతనంగా ఏర్పాటు చేసిన చిట్యాల మున్సిపాలిటీ చాలా చూ డచక్కగా సౌందర్య కరంగా ఉండడం జరిగింది సహకరించిన మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకటరెడ్డి మరియు పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన వివిధ పార్టీ నాయకులు పట్టణ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు



## చిన్నారులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ , ఏఎంసి చైర్మన్

పరకాల : వార్త మిర్రర్ : పరకాల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులోని దాసరి శంకర్ ప్రవళిక గార్ల కుమార్తెల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి, వారి వెంట కౌన్సిలర్లు గొర్రె ప్రవంతి రాజు, మార్త ఉమాదేవి రఘుపతి గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ బండి రమేష్ గౌడ్, చెరుకు సుధాకర్, చెరుకు నాగరాజు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తాలో నాయి బ్రాహ్మణ సంకల్ప దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 11 : కార్పొరేట్ సెలూన్ల ఏర్పాటును తీవ్రంగా ఖండిస్తూ కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా వద్ద కుత్బుల్లాపూర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 5వ రోజు చేపట్టిన నాయి బ్రాహ్మణ సంకల్ప దీక్షలో గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పాల్గొని సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటానని చెప్పారు, నాయి బ్రాహ్మణుల విజ్ఞప్తి మేరకు కార్పొరేట్ సెలూన్లను ఏర్పాటు చేయకుండా, ప్రభుత్వం ద్వారా జీవో జారీ చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంకల్ప దీక్ష బి.శ్రీనివాస్ నాయి, రిజిస్ట్రేషన్ నెంబర్ 579/2021 అధ్యక్షుడు ఏ.రేణయ్య నాయి, ప్రధాన కార్యదర్శి కే.పరమేష్ నాయి, చైర్మన్ ఎస్ రవిబాబు నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సురేష్ నాయి, క్యాషియర్ వి.మహేందర్ నాయి, మీడియా ప్రచార కార్యదర్శి బంటు ప్రవీణ్ నాయి, సలహాదారులు ఎం.బిక్షపతి నాయి, ఉపాధ్యక్షుడు ఎస్ఎంఎస్ సురేష్ నాయి, యు.హనుమంతు నాయి, జాయింట్ సెక్రెటరీ జి.వెంకటేష్ నాయి, టీ.కుమార్ నాయి, గౌరవ అధ్యక్షుడు మైలారం యాదగిరి నాయి, సురేందర్ నాయి, తెలంగాణ రాష్ట్ర ప్రజా యువజన యువశక్తి నాయి, బ్రాహ్మణ సేవా సంఘం సుచిత్ర శ్రీ బాలాజీ నాయి, బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వి స్ ర్ వెంకట్, సుచిత్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఏ.సాయి నాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలన



ఎల్లమ్మ బండ, వార్త మిర్రర్ నవంబర్ 11 : 124 డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను బస్తి వాసులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా ఎన్టీఆర్ నగర్లో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించడం జరిగింది, అదేవిధంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను కూడా పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్లో ముప్పై లక్షల నిధులతో నూతనంగా సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందని, కాలనీలో దాదాపు తొంభై శాతం అభివృద్ధి పనులన్నీ పూర్తయ్యాయని, మిగిలిన ఉన్న కొన్ని డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, ఖాజా, ఫారూఖ్, నాగరాజు, ఆదర్శ్, మహేష్, ఇంతియాజ్, అరుణ, ఎం.డి అహ్మద్, నారాయణ, సాయి, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఐక్యం-2022 ఇంటర్ - స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి ఢిల్లీ ఇంటర్నేషనల్ స్కూల్లో డిఐఎస్, టిఎస్పిఎస్ మరియు డిఎస్ఇ స్కూల్స్ గ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ దివంగత శ్రీ మధుసూదన్ పంపల్కర్ ప్రేమపూర్వక జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన 'ఐక్యం-2022 ఇంటర్ - స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్'ను గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు, ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం బాస్కెట్ బాల్, స్కేటింగ్, త్రో బాల్, టెన్నిస్ కోర్టులను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ టి.టి ఛాంపియన్ మరియు మార్షల్ ఆర్ట్స్ బ్లాక్ బెల్ట్ హోల్డర్ వరుని జైస్వాల్, డిఐఎస్ చైర్ పర్సన్ జ్యోతి పంపల్కర్, డైరెక్టర్లు శిల్పా రవి పంపల్కర్, స్వాతి పంపల్కర్, పూజ పంపల్కర్, అకడమిక్ డైరెక్టర్ శైలజ అబ్బూరి, జిఎం ఉపేంద్ర రవి మరియు స్థానిక వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్ సువర్ణ, నాయకులు లక్ష్మణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

### డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి



వార్త మిర్రర్ జడ్చర్ల : శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రంన్ని ప్రారంభించిన డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి. అనంతరం రైతు బందు అధ్యక్షులు అన్మగల్ల నర్సిం హులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన మేరకు రైతులు పండించిన ప్రతి గింజను కొంటా మని అన్నారు. రైతులు మార్కెట్ కు ధాన్యాన్ని తెచ్చేటప్పుడు తాలు శాతం తక్కువ ఉండేటట్లు శుభ్రం చేసి తేమ 17 శాతం తక్కువ వచ్చేటట్లు ఆరబెట్టుకుని రావాలని మొదటి రకం ధాన్యానికి ప్రభుత్వం కనీస మద్దతు ధరగా 2060 రూపాయల నిర్ణయించిందన్నారు. ఈ అవకాశాన్ని మండ లంలోని రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇదే విధంగా త్వరలో మండలంలోని ఈద్గన్ పల్లి, కళ్లెపల్లి, రంగారెడ్డి గూడ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోహన్ నాయక్,వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కప్పేరి బచ్చిరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు అన్మగల్ల నర్సింలు, ఉప సర్పంచ్ అల్లె శ్రీనివాసులు, రాజాపూర్ గ్రామ రైతుబంధు అధ్యక్షులు బోడ శ్రీకృష్ణ, ఎఎంసి డైరెక్టర్ వనపర్తి దేవేందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నరహరి, ఆనంద్ గౌడ్, తిరుమలాపూర్ మైపాల్ రెడ్డి, సత్తయ్య,ఆల్లె తిరుపతయ్య, ఉప సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు మొగిలి మైపాల్, హనుమంతు,యాదయ్య, కృష్ణయ్య, శ్రీధర్,లక్ష్మయ్య, శేఖర్,తహసీల్దార్ రాంబాయి, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఏవో నరేందర్, ఎఇఓలు,రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జీడీపీకి మూడీస్ కత్తెర

భారత ఆర్థికాభివృద్ధి రేటు అంచనాల్ని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు, ద్రవ్య సంస్థలు, ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్లు వరుసపెట్టి తగ్గిస్తున్న క్రమంలోనే తాజాగా మూడీస్ ఇన్వెస్టర్ సర్వీస్ సైతం కుదించింది. 2022 సంవత్సరానికి భారత్ జీడీపీ వృద్ధి 7 శాతానికి పరిమితమవుతుందని రేటింగ్ ఏజెన్సీ మూడీస్ శుక్రవారం ప్రకటించింది. ఇదే సంస్థ ఈ ఏడాది మే నెలలో 8.8 శాతం వృద్ధి రేటును అంచనావేయగా, దానికి సెప్టెంబర్లో 7.7 శాతానికి తగ్గించింది. ఇప్పుడు మరోసారి అంచనాల్ని దించింది. అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వడ్డీరేట్లు, మందగిస్తున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కలిపి భారత్ ఆర్థిక వృద్ధిని దెబ్బతీస్తాయని 'గ్లోబల్ అవుట్లుక్ 2023-24'లో మూడీస్ వ్యాఖ్యానించింది. 2023లో భారత్ వృద్ధి రేటు మరింతగా 4.8 శాతానికి క్షీణిస్తుందని, అటుతర్వాత 2024లో 6.4 శాతానికి మెరుగుపడుతుందని వివరించింది. మూడీస్ వ్యాఖ్యలివి%ౌా కనిష్ఠ రూపాయి విలువ, అధిక క్రూడ్ ధరలు ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెంచుతాయి. సెప్టెంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 7.41 శాతానికి చేరగా, టోకు ద్రవ్యోల్బణం వరుసగా 18 నెలల నుంచి రెండంకెల్లో నమోదవుతున్నది. ద్రవ్యోల్బణానికి కళ్లెం వేసేందుకు, రూపాయి విలువను స్థిరపర్చేందుకు రిజర్వ్బ్యాంక్ రెపో రేటును మరో 50 బేసిస్ పాయింట్లు పెంచవచ్చని అంచనా. ఈ ఏడాది మే నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో ఆర్బీఐ 190 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును పెంచడంతో రెపో రేటు 5.90 శాతానికి చేరింది. తదుపరి పెంపు తర్వాత ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తున్న సూచనలు కన్పిస్తే ఆర్బీఐ.. వృద్ధిపై దృష్టిపెడుతుంది. దేశీయ ఫండమెంటల్స్ బలంగా ఉన్నా, అంతర్జాతీయంగా ద్రవ్య విధానాలు కఠినతరంకావడం, డిమాండ్ మందగించడంతో 2023లో భారత్ వృద్ధి రేటు మరింతగా తగ్గుతుంది. ప్రస్తుత సవాళ్లను ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంక్లు అధిగమించగలిగితే 2024లో స్థిరత్వం ఏర్పడే అవకాశం ఉంటుంది. ఈ నెలాఖర్లో క్యూ2 జీడీపీ డాటా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాల ప్రకారం ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరం క్యూ1 జీడీపీ 13.5 శాతానికి పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో 4.10 శాతం వృద్ధి నమోదయ్యింది.



## జీడిమెట్ల వినియోగ దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

జీడిమెట్ల, వార్త మిర్రర్ నవంబర్ 11 : జీడిమెట్ల వినియోగ దారుల సంఘం ఆధ్వర్యంలో సూరారం అంబేద్కర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా జైపూర్ ప్రెసిడెంట్ అనంతశర్మ, వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా ప్రీతి పాండే, సీసీఐ గ్రూప్ జీడిమెట్ల కన్స్యూమర్ ప్రెసిడెంట్ జాగృతి సొసైటీ శివపార్వతి, రైటర్ పద్మావతి, మల్లేష్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చింతల్లో ఎస్.వి.బేకర్స్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్

చింతల్, వార్త మిర్రర్ నవంబర్ 11 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని చింతల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.వి.బేకర్స్ ను గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తో కలిసి ప్రారంభించారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న సుగుణమ్మకి సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 11 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన దుబ్బ సుగుణమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పందించి తన వంతుగా 5000 ఆర్థిక సాయం సమకూర్చగా సంస్థ సభ్యులు ఈ మేరకు శుక్రవారం బాధితురాలికి అందజేశారు



## సొంటిరెడ్డి పున్నారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రతినిధి నర్సారెడ్డి భూపతిరెడ్డి

గాజుల రామరం, వార్త మిర్రర్ నవంబర్ 11 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామరంలో ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.



## సంగెం వీరేశ్ గుప్త కుమారుడి జన్మదిన వేడుకలో నర్సారెడ్డి భూపతిరెడ్డి

సుభాష్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 11 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ ( సుభాష్ నగర్ ) లో కాంగ్రెస్ నాయకులు సంగెం వీరేశ్ గుప్త కుమారుడి జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038